ఈనాడు
వికారాబాద్
శుక్రవారం 11 ఆగస్టు 2017 16 పేజీలు

మొక్కలు నాటకుంటే వేతనాల నిలిపివేత

వికారాబాద్, న్యూస్‌టుడే: హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40 వేల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని సాధించాలని, లేకుంటే వేతనాలు నిలిపివేస్తామని జిల్లా పాలనాధికారిణి దివ్య హెచ్చరించారు. గురువారం మర్పల్లి ఎంపీపీ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటడానికి అవసరమైన ప్రణాళికలను ఆయా గ్రామాల పరిస్థితులను అనుసరించి రూపొందించుకోవాలన్నారు. ఏమాత్రం అలసత్వం వహించిన సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఐకేపీ, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుల వేతనాలను నిలిపివేయిస్తామన్నారు. హరితహారాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అధికారులకు నజరానాలు అందిస్తామన్నారు. మర్పల్లి మండలంలో గతంలో నకిలీ పాసుపుస్తకాలపై రుణాలు పొందినవారి వివరాలను విచారణ చేసి రికవరీ చేయాలన్నారు. 2014-15లో ఎస్సీ, ఎస్టీ సంస్థల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారా? లేదా అనే విషయమై విచారణ జరపాలని, యూనిట్లను ఏర్పాటు చేసుకోని అభ్యర్థుల రుణాలు రికవరీ చేయాలని ఆదేశించారు. కిసాన్‌మిత్ర హెల్ప్‌లైన్‌కు 56 ఫిర్యాదులు అందాయని, ఏ మండలంలో వచ్చిన ఫిర్యాదులను వారే పరిష్కరించాలని, సాధ్యం కానప్పుడు మాత్రమే జిల్లా అధికారుల దృష్టికి తేవాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ నర్సింలు, నీటిపారుదలశాఖ ఏఈ వరప్రసాద్, ఉపాధిహామీ ఏపీఓ శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం మధుకర్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కాగ్నాలో ఇసుక దోపిడీ!

తెలంగాణ-కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న బషీరాబాద్ మండల శివారులోని కాగ్నా నదిలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఇసుకను అక్రమంగా తవ్వేస్తున్నారు. అడ్డుకునే వారే లేకపోవడంతో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. రేయింబవళ్లు యంత్రాల సహాయంలో ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తూ కాగ్నా నదిని ఖాళీ చేసేస్తున్నారు. ప్రతి రోజూ వందల క్యూబిక్ మీటర్లలో ఇసుక తరలిస్తున్నా.. అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదు. విలువైన ఇసుక మాత్రం తరలిపోతూనే ఉంది. ఫలితంగా సమీప గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఈ తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...

- టిప్పర్లు లారీల్లో అక్రమ రవాణా
- కర్ణాటక వ్యక్తుల బరితెగింపు
- హద్దులు తీసేసినా పట్టని యంత్రాంగం



ఇసుక తవ్వకాలతో వట్టిపోయిన క్యాద్గిరా-గంగ్వార్ శివారులోని నది



హద్దు కట్టెను తొలగించి మరోచోట పాతిన అక్రమార్కులు

న్యూస్‌టుడే, బషీరాబాద్

బషీరాబాద్ మండలం క్యాద్గిరా, గంగ్వార్ గ్రామాల పరివాహకంలో కాగ్నానది ఇటువైపు తెలంగాణ రాష్ట్ర పరిధి... అదే వాగు అటువైపు గట్టు దాటితే కర్ణాటక రాష్ట్ర పరిధి ఉంటుంది. కన్నడిగులు కొందరు అక్రమంగా తెలంగాణ వైపు వచ్చి భారీగా ఇసుకను తవ్వేస్తుండటంతో రెండు సంవత్సరాల క్రితం అప్పటి బషీరాబాద్ ఎస్ఐ అభినవ చతుర్వేది, మండల తహసీల్దార్ అనిల్‌కుమార్ ఇద్దరూ కలిసి నదిలో ఆసాంతం సర్వే చేశారు. రెండు ప్రాంతాల మధ్య స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేస్తూ కర్రలు పాతారు. తెలంగాణ పరిధిలో ఇసుకను తరలించొద్దంటూ అక్కడి వారిని గట్టిగా హెచ్చరించారు. అప్పట్లో నాలుగు ఇసుక ట్రాక్టర్లను సైతం పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలం పాటు వెనక్కి తగ్గిన ఇసుకాసురులు ఇటీవల మళ్లీ రెచ్చిపోతున్నారు. యంత్రాలను తీసుకొచ్చి... భారీ ఎత్తున ఇసుకను తోడేస్తున్నారు. కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల మధ్య పాతిన హద్దు కట్టెలను తొలగించేశారు. నది పరిసరాల రైతులు ఎంత చెప్పినా వినకుండా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. వారిని కట్టడి చేయాలని రెండు ప్రాంతాల అధికారులకు తరచూ విన్నస్తున్నారు. అయితే... తమ పరిధి కాదంటూ తెలంగాణ రాష్ట్ర అధికారులు... తమ పరిధి కాదంటూ కర్ణాటక రాష్ట్ర అధికారులు మిన్నకుంటున్నారు. అన్నీ తెలిసిన సిబ్బంది తమకేమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఇసుక తరలిపోతుంది. ఇసుక రవాణాకు తమ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని కర్ణాటక ప్రభుత్వ అధికారులు పేర్కొంటుండటం గమనార్హం.

రాజకీయ నేతల అండదండలు

తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోన్ని రాజకీయ పార్టీల నాయకుల అండతోనే ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా కొనసాగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన కొందరు నాయకులు, కర్ణాటకకు చెందిన నాయకులు ఇసుక రవాణాకు సహకరిస్తున్నారని వివరిస్తున్నారు. పెద్దఎత్తున ఇసుక తరలిస్తుండడంతో నదిలోని ఇసుకంతా ఖాళీ అయిందని... కర్ణాటక పరిధిలో, తెలంగాణ పరిధిలో ఉన్న ఇసుకనంతా తోడేస్తున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను **మిగతా 7 లో...**

స్థలం ఖరారు... పనులదే ఆలస్యం

- కార్యాలయాల సముదాయం నిర్మాణానికి కసరత్తు
- పరిశీలించిన ఉన్నతాధికారులు

వికారాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల చెంతకే పాలన తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలను పునర్విభజన చేసింది. ఈ క్రమంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల జాబితాలో వికారాబాద్ ఒకటిగా నిలిచింది. నూతన జిల్లా కేంద్రంలో ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల కొరత వేధిస్తోంది. ప్రస్తుతం పట్టణంలో ఒక్కో శాఖ ఒక్కోచోట చెల్లాచెదురుగా ఉన్నాయి. ఆయా కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు కష్టాలు తప్పడంలేదు. ఈ సమస్యలు తీరే తరుణం తొందరలోనే రానుంది. అన్ని రకాల అత్యాధునిక హంగులతో కూడిన కార్యాలయాల సముదాయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇందులో భాగంగానే వికారాబాద్ జిల్లా పరిపాలనా కార్యాలయంతోపాటు స్థానిక సంస్థల కార్యాలయాలకు భూములను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ఈ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఆర్కిటెక్ట్ ఉషారెడ్డి, జిల్లా పాలనాధికారిణి దివ్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో **మిగతా 7 లో...**



ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్కిటెక్ట్ ఉషారెడ్డి, పాలనాధికారిణి దివ్య తదితరులు

ముంగిట గడువు.. గమ్యానికి పరుగు!

- అధికారుల కార్యాచరణ
- మేస్త్రీల సహకారంతో ముందడుగు
- ముమ్మరంగా శౌచాలయాల నిర్మాణం

న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

రాష్ట్రంలో ప్రతి ఇంటికి శౌచాలయం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వచ్ఛభారత్ పథకం కింద ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. రాష్ట్రంలో 72 పురపాలక సంఘాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జనకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు జారీ చేసింది. నాటి నుంచి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. గత రెండేళ్లుగా అధికారులు దీనిపై దృష్టి సారించినా పూర్తిస్థాయిలో నిర్మాణానికి నోచలేదు. దీంతో గడువు సమీపిస్తున్నా, లక్ష్యానికి సుదూరంలో ఉన్నారు. ప్రస్తుతం దీనిపై దృష్టి సారించి కార్యాచరణ చేపడుతున్నారు.

ఇసుకే ప్రధాన సమస్య...

వ్యక్తిగత శౌచాలయాలు నిర్మించేందుకు ఇసుకే ప్రధాన సమస్యగా మారుతోంది. ఇసుక తరలింపునకు అధికారులు అనుమతులు ఇవ్వడం లేదు. ఒక్కో శౌచాలయం నిర్మాణానికి కనీసం ట్రాక్టర్ ఇసుక అవసరం ఉండగా, అధికారులు కేవలం ట్రాక్టరు ఇసుకను ఇచ్చి రెండు, మూడింటికి వాడుకోమని చెబుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. దీనికి తోడు స్థల మరో సమస్యగా మారింది. పేదల ఇళ్ల వద్ద నిర్మాణానికి స్థలాలు లేకపోవడం అవరోధంగా మారింది.

పట్టణంలో...: పట్టణంలోని 31 వార్డుల్లో 13వేలకు పైగా నివాస గృహాలు ఉన్నాయి. వాటిలో చాలా వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో లేవు. ఇంటింటికీ వీటి నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ పథకం కింద వీటిని మంజూరు చేశాయి. పట్టణంలో మొత్తం 2,100 మంది నిర్మించుకునేందుకు **మిగతా 7 లో...**



అసంపూర్తిగా శౌచాలయం

ప్రతికూల వాతావరణం...

పచ్చదనానికి ప్రతిబంధకం!



నర్సరీలోనే దెబ్బతిన్న మొక్కలు

సరైన వర్షాలు లేక లక్ష్యానికి హరితహారం దూరం

న్యూస్‌టుడే, పరిగి, కుల్కచర్ల

పచ్చదనాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం ఊపందుకోవడం లేదు. వరణుడు కరుణించకపోవడంతో మొక్కల పెంపకానికి ఆదిలోనే అవరోధం కలుగుతోంది. మరో వైపు ఇప్పటికే నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు అవస్థలు పడుతున్నారు. ఎండా కాలం మాదిరిగానే ఎండలు తలపిస్తున్నాయి. గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్నా అవి మొక్కలను తడిపే స్థాయిలో కూడా ఉండటంలేదు. ఇలాంటి సమయంలో నాటిన వాటి సంరక్షణ ముఖ్యమని అధికారులు భావిస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40వేల మొక్కలు నాటాలని నిర్దేశించినా ఇప్పటిదాకా పదివేల మొక్కలు కూడా నాటలేదు. చినుకు చింత తీరితేనే కార్యక్రమం సజావుగా కొనసాగుతుందని భావిస్తున్నారు.

జిల్లాలో...

వికారాబాద్ జిల్లాలో 18 మండలాలు, పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలు ఉండగా అటవీ విస్తీర్ణం నిర్ణీత స్థాయిలో లేదని ప్రభుత్వం ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించింది. దీన్లో భాగంగా మొదటి దఫా ఆరంభంలోనే మొక్కల పెంపకానికి కరవు అడ్డుపడింది. రెండో దఫా (గత ఏడాది) జిల్లా అంతటా వర్షాలు పడినా పరిగి, పూడూరు, కొడంగల్, బొంరాస్‌పేట తదితర ప్రాంతాల్లో నామమాత్రంగానే కురిసింది. అప్పుడుకూడా మొక్కల పెంపకం (హరిత హారం) విజయవంతం కావాలని ప్రజలు, అధికారులు శ్రమించారు. ఇక ప్రస్తుతం మూడో దశ హరిత హారం కార్యక్రమం గత జులైలో ప్రారంభమైంది. అయితే ఈసారి తొలకరి ఆరంభంలో వర్షాలు ఊరించాయి. ఇది చూసిన ప్రతి ఒక్కరూ ఈసారి మంచి వర్షాలు పడతాయని ఆశించారు. నిర్ణీత సమయానికే మొక్కల పంపిణీ ప్రారంభించారు. కానీ వర్షాలు లేకపోవడంతో నాటిన మొక్కలు ఎలా బతికించుకోవాలనే ఆలోచనలో పడిపోయారు.

- ఈసారి జిల్లా వ్యాప్తంగా 1.25 కోట్ల మొక్కలు మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. కానీ ఇప్పటిదాకా జరిగిన తీరు పరిశీలిస్తే దీన్లో కనీసం 25 శాతం కూడా నాటినట్లు లెక్కలు తేలడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.
- పరిగి నియోజకవర్గంలోని పూడూరు, పరిగి, దోమ, కుల్కచర్ల మండలాల్లో 89 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ లెక్కన మొత్తంగా 35.60లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. కానీ ఇందులో నేటి వరకు కనీసం 25 శాతం లక్ష్యం నెరవేరలేదు. నర్సరీల్లో ఆశించిన స్థాయిలో మొక్కలు పెరగకపోవడం ఒక కారణమైతే ఉపాధిహామీ కూలీల కొరత పథకానికి ప్రతిబంధకంగా మారింది. ఖరీఫ్ వ్యవసాయ పనులు జిల్లా వ్యాప్తంగా ఒకేసారి ప్రారంభం కావడంతో పథకంపై తీవ్ర ప్రభావం పడింది.



కలుపు తీస్తున్న విద్యార్థులు

నీరుగారుతున్న లక్ష్యం

వర్షాకాలం ప్రారంభంలో మంచి వర్షాలు కురిశాయి. కానీ సకాలంలో ఉపాధి హామీ అధికారులు స్పందించకపోవడంతో గుంతల పనులు ప్రారంభించలేదు. కనీసం గుంతలు పూర్తయినా నాటే పనులు దాదాపు సగానికి సగం జరిగేది. ఉపాధిహామీ, అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న నర్సరీల్లో టేకు, ఈత, గుల్మోర్, బయోడీజిల్, చింత, మర్రి, రావి, శిశు, ఉసిరి, వేప, దానిమ్మ, బొప్పాయి, నిమ్మ మొక్కలు పెంచుతున్నారు. ఉపాధి కూలీలు వంద రోజుల పని దినాలు పూర్తి చేసిన వారు ఎక్కువగా ఉండటంతో అసలు సమస్య ఆరంభమైంది. ప్రత్యామ్నాయం లేకపోవడంతో కొన్ని నర్సరీల్లో మొక్కలు మూలుగుతున్నాయి.

- కుల్కచర్లలో 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇటీవల ఇక్కడి నుంచి మరికల్, కొత్తపల్లి, చాకల్‌పల్లి, కన్మన్‌కల్వ, మల్కాపూర్ గ్రామాలు వీలీనం అయినప్పటికీ ఈ గ్రామాల్లో ఇజీఎస్ బాధ్యతలను కుల్కచర్ల మండల అధికారులే చూస్తున్నారు. ఈజీఎస్ ఆధ్వర్యంలో నాలుగు నర్సరీలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో అయిదు నర్సరీలు ఉన్నాయి. వీటలో 14 లక్షల మొక్కలను పెంచారు. ఇందులో 50 వేల పండ్ల మొక్కలు ఉన్నాయి. మిగతావన్ని టేకు మొక్కలే. వాణిజ్య పరంగా డిమాండ్ ఉన్న టేకుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఫలితమివ్వని సమీక్షలు

హరిత హారం విజయవంతం కోసం జిల్లాలో ప్రతి వారం జిల్లా స్థాయి అధికారుల మొదలు, మండల స్థాయి అధికారుల వరకు సమీక్షలు నిర్వహిస్తున్నారు. చివరకు పాలనాధికారికూడా సమావేశాల్లో పాల్గొంటూ హరిత హారం విజయవంతం కోసం పనులు ఎలా సాగుతున్నాయని ఆరా తీస్తున్నారు. కుల్కచర్ల, పరిగి, దోమ, పూడూరు తదితర మండలాల్లో ప్రతి శుక్రవారం మండల ప్రత్యేకాధికారులు అన్ని కార్యక్రమాలను పక్కన పెట్టి హరితహారంపై సమీక్షను నిర్వహిస్తున్నారు. బుధవారం ఈజీఎస్ సిబ్బందితోను ప్రత్యేకంగా మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులతో సమీక్షిస్తూ పలు సూచలను కిందిస్థాయి ఇస్తున్నారు. అయినా పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. కుల్కచర్లలో ఇటీవల జిల్లా పాలనాధికారిణి గ్రామం వారీగా ఎన్ని మొక్కలను నాటారు? ఇంకా ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయి. నాటడంలో వెనుకబడిన గ్రామాల్లో పరిస్థితిపై సమీక్షను నిర్వహించి మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యాలయాలు, ఇతర సంస్థల ఆవరణలో మొక్కలను నాటేందుకు తగిన స్థలం లేని పరిస్థితుల్లో అటవీ, రెవెన్యూ శాఖలకు చెందిన వందలాది ఎకరాల స్థలాలు ఉన్నాయి. వాటిలో నాటించాలని పాలనాధికారులు ప్రత్యేకంగా సూచించినప్పటికీ కింది స్థాయిలో అధికారులు పట్టించుకోలేదు. వర్షాలు సకాలంలో పడకపోవడం ఓ కారణమైతే అధికారులు పూర్తి స్థాయిలో లక్ష్యసాధనలో శ్రద్ధ వహించకపోవడం మరో కారణంగా పేర్కొనవచ్చని సిబ్బంది పేర్కొంటున్నారు. కనీసం ఇకనైనా లక్ష్యం అమలుకోసం అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పిల్లలు పాఠశాలలోనే ఉండాలి

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: పిల్లలు పనిలో కాకుండా పాఠశాలలోనే ఉండాలని పేర్కొంటూ మండల కేంద్రానికి చెందిన ఓ బాలుడుని చైల్డ్‌లైన్ టీమ్ లీడర్ హన్మంతురెడ్డి 8వ తరగతిలో చేర్పించారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ బాలుడిని గత ఏడాది 7వ తరగతి వార్షిక పరీక్షల సమయం నుంచి పాఠశాలకు పంపించకుండా ఇతర పనులకు పంపిస్తున్నారు. ఈ మేరకు తమకు సమాచారం రావడంతో గురువారం విద్యార్థి తల్లితండ్రుల దగ్గరికి స్థానిక పోలీసుల సహాయంతో వెళ్లి చదువు ప్రాముఖ్యాన్ని వివరించామని ఆయన చెప్పారు. వారికి పలు రకాలుగా కౌన్సెలింగ్ నిర్వహించి బాలుడుని 8వ తరగతిలో చేర్పించామన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలోనే ఉండే విధంగా తల్లితండ్రులు బాధ్యత వహించాలన్నారు. చదువు కాకుండా ఇతర పనులకు పంపిస్తే తగు చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.



తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారి

హోటల్ యాజమాన్యానికి తాఖీదులు

బంజారాహిల్స్ : జలమండలి ఉన్నతాధికారులు బంజారాహిల్స్‌లో గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఓ హోటల్ నిర్వాకాన్ని గుర్తించి తీరు మార్చుకోవాల్సిందిగా హెచ్చరించి నోటీసులు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నం.1, 3 కలిసే ప్రాంతంలో ఉన్న నాగార్జున సర్కిల్ ప్రదేశంలో తరచూ డ్రైనేజీ మ్యాన్ హోళ్ల నుంచి మురుగునీరు వెల్లువెత్తుతోంది. దుర్వాసనతో పాటు ఇటు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గురువారం జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఆజ్మీర కృష్ణ, జనరల్ మేనేజర్ ప్రభు, బంజారాహిల్స్ జలమండలి మేనేజర్ సరిత, సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రోడ్డు నం.3లోని చట్నీస్ హోటల్‌కు చెందిన సెల్లార్‌ను పరిశీలించారు. వృథా జలాలు, వర్షం నీరు సీవరేజీ పైపులైనులోకి వదులుతున్న విషయాన్ని గుర్తించి హోటల్‌కు నోటీసులు అందజేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు హోటల్ యాజమాన్యం, వారం రోజులు గడువు అడిగారనీ, పరిస్థితి గమనించి తదుపరి చర్యలు తీసుకుంటామని జలమండలి జనరల్ మేనేజర్ ప్రభు తెలిపారు.

అడ్డగుట్టనే అందరికీ ఆదెరవు





కండ్లపల్లిలో వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ విశ్వనాథం, తహసీల్దారు కిషన్ , కారును అడ్డుకుని వేడుకుంటున్న స్థానికులు

మైనింగ్ అనుమతులపై ముగిసిన అభిప్రాయ సేకరణ

పూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కండ్లపల్లి భూముల్లో మైనింగ్ అనుమతుల అభ్యంతరాలపై ఆర్డీఓ విశ్వనాథం, తహసీల్దారు కిషన్‌లు గురువారం గ్రామంలో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. సర్వే సంఖ్య 51లోని ప్రభుత్వ భూముల్లో ఎర్రమట్టి తవ్వకాల కోసం ప్రైవేటు వ్యక్తులు పెట్టుకున్న దరఖాస్తు నేపథ్యంలో స్థానికులు వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అడ్డగుట్టగా చెప్పుకునే ప్రాంతంలో మైనింగ్ జరిపితే ఎంతో మంది జీవనం కోల్పోవాల్సి వస్తుందని స్థానికులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామానికి దగ్గరగా ఉండటంతో దుమ్మూ దూళి చేరి కలుషితం ఏర్పడుతుందని, పంటలు కూడా దెబ్బతింటాయని చెప్పారు. ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను జిల్లా ఉన్నతాధికారులకు రాసి పంపుతామని ఆర్డీఓ వెల్లడించారు. తిరుగు ప్రయాణంలో ఆయన కారుకు అడ్డుగా పోయి తమకు న్యాయం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ మహేశ్, వీఆర్ఓ రాములు స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల అధ్యక్షులు సభ్యులు ఉన్నారు.

తెరాసవి జిల్లా సమన్వయకర్తగా శ్రీకాంత్‌రెడ్డి



శ్రీకాంత్‌రెడ్డి

వికారాబాద్: తెరాసవి జిల్లా సమన్వయకర్తగా వికారాబాద్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డిని రాష్ట్ర కార్యదర్శి శుభప్రద్‌పటేల్ నియమించారు. జిల్లాలోని కళాశాలల్లో తెరాసవి విభాగాన్ని పటిష్టపర్చడానికి కృషి చేస్తానని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందింపజేసి సమస్యలపై స్పందించేలా అవగాహన కల్పిస్తానని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి అప్పగించినందుకు వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

గిరాకీ నేర్పిన పాఠం...

సులువైన లాభ మార్గం!


సాగులో ఉన్న టమాటా

- అవసరాలను గుర్తిస్తూ పంథా మారుస్తున్న రైతులు
- ఈసారి జిల్లాలో ఆశాజనకంగా టమాటా సాగు
- నెలరోజుల్లో చేతికి అందుతున్న దిగుబడులు

న్యూస్‌టుడే, పూడూరు

ఇన్నాళ్లూ తోటి రైతులు కిందటి సంవత్సరం ఏ పంట సాగుచేసి లాభాలు గడిస్తే మిగతా రైతులుకూడా అదే పంట వేయడానికి ఆసక్తి చూపే వారు. దీనికి ప్రజల డిమాండ్, మార్కెట్ అవసరాలతో పెద్దగా పని ఉండేది కాదు. కానీ టమాటా ధరలు నేర్పిన పాఠంతో రైతులు ఆలోచనలు మారుతున్నాయి. కొంత కాలంగా టమాటా పేరు చెబితేనే వినియోగదారులు హడలిపోయే పరిస్థితి నెలకొంది. మొన్నటిదాకా కిలో టమాటా ధర రూ.100కు పైమాటే పలికింది. ఇప్పుడిప్పుడే ధరలు దిగివస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు రైతులకు కొత్త పాఠం బోధిస్తున్నాయి. ప్రజల డిమాండ్‌ను గుర్తించడం తోపాటు మార్కెట్ అవసరాలకు తగిన విధంగా పంటలను పండిస్తే సమయానికి పంట చేతికి వచ్చి పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందని భావిస్తున్నారు. దీనికి అనుగుణంగా రైతులు తమ సాగు తీరు మార్చుకుంటూ నెలరోజుల్లో నేర్చుకుంటున్నారు. ఇందుకు తాజా ఉదాహరణగా టమాటా సాగు రైతులను పేర్కొనవచ్చు. త్వరలోనే వర్షాకాలం పంట రానుండటంతో ఎంతోమంది ఫలితం బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి న్యూస్‌టుడే అందిస్తున్న కథనం..


మన్నెగూడ సంతలో విక్రయానికి వచ్చిన టమాటాలు

అదృష్టం దక్కించుకున్నారు

ఏడాది కాలంగా ధరలేక పోవటంతో టమాటా పంట సాగుచేసిన ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాలేదు. వరుస నష్టాలకు గురైన రైతులు వేసవిలో బోరు, బావుల్లో నీరు ఉండికూడా టమాటా సాగుచేసేందుకు ఆసక్తి చూపలేదు మొక్కజొన్న, జొన్న వంటి ఇతర పంటలు వేశారు. దీంతో జిల్లాలో సాగు విపరీతంగా తగ్గుముఖం పట్టింది. కొందరు రైతులు మాత్రమే వేసవిలో టమాటా పంటను సాగుచేసి తమ అదృష్టాన్ని దక్కించుకున్నారు. సాగు అధికంగా లేకపోవటం మూలంగా వేసవిలో టమాటా సాగుచేసిన రైతులకు కాలం కలిసివచ్చినట్లు అయ్యింది. సుమారు 25 కిలోల బరువు ఉండే టమాటా పెట్టె రూ. 1,600 నుంచి 2,200 వరకు పలికింది. బయట మార్కెట్‌లో వినియోగదారులకు కిలో రూ.100 నుంచి రూ.120 వరకు పలకటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు టమాటా కొనలేని పరిస్థితి నెలకొంది. మార్కెట్‌లో ధర వినగానే ధడ పుట్టుకొచ్చింది కాని ఏప్రిల్, మే మాసాల్లో అధిక ఉష్ణోగ్రతలతో కూడిన ఎండలు రావటంతో వేడిమికి టమాటా చెట్లకు తెగుళ్లు సోకాయి. తెగుళ్ల నివారణ కోసం రైతులు ఖరీదైన మందులు పిచికారి చేసినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. జూన్, జులై మాసంలో కురిసిన వర్షాలకు మొక్కలు కిందికి వంటటంతో కాయలు నేలకు తాకి కొన్ని మురిగి పోయాయి. ఉన్న పంటకు దిగుబడులు ఆశించిన స్థాయిలో రాలేదు. ఎకరానికి రూ.25 నుంచి 30 వేల వరకు పెట్టుబడి ఖర్చులు అయ్యాయి. ప్రస్తుతం ఎకరానికి 25 కిలోల పెట్టెలు మూడు నుంచి ఐదుకు మించటం లేదు. ఎండా కాలంలో పరిగి నియోజకవర్గంలోని మండలాల్లో సమారు 1,200 వరకు టమాటా సాగులో ఉండేది. ప్రస్తుతం టమాటా పంటకాలం ముగియటంతో కొందరు రైతులు అదే పొలంలో వరి, మొక్కజొన్న వంటి ఇతర పంటలకు సిద్ధం చేస్తున్నారు.

ఎకరంలో టమాటా సాగుచేస్తున్నా

– నారాయణ రైతు, పెద్దఉమ్మెంతాల్

వర్షాధారంతో ప్రస్తుతం ఎకరంలో టమాటా పంటను సాగుచేస్తున్నా.. . గత వర్షాకాలంలో బోరువద్ద ఉన్నకొద్ది పాటి నీటితో అర ఎకరంలో సాగుచేయగా నష్టపోయాను. ఎండలు విపరీతంగా రావటంతో తెగుళ్ల సోకాయి. పూత వచ్చే సమయంలో ఆకు ముడత వచ్చి ఎదగలేదు. ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేకపోవటంతో పంటలను పొలంలోనే వదిలేయాల్సి వచ్చింది. వర్షాలకు ఎకరంలో వేసిన పంట బాగుంది ప్రస్తుతం ఉన్న ధరలో సగం ఉన్నా మంచి లాభాలు వస్తాయని ఊరట కలుగుతోంది.

సూచనలు చేస్తున్నాం

– రామ్మోహన్‌రావు, ఏఓ, పూడూరు

వర్షాధారంపై రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన టమాటా పంట ఎక్కడ చూసినా ఆశాజనకంగానే ఉంది. తెగుళ్ల సోకకుండా ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపట్టేందుకు రైతులకు సూచనలు ఇస్తున్నాం. వర్షాకాలం టమాటా దిగుబడులు సాధారణంగా వచ్చేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతం పూత, పిందెలు పడుతున్నాయి పంటను కాపాడుకునేందుకు రైతులు మోతాదు ప్రకారం క్రిమిసంహారక మందులు పిచికారి చేయాల్సి ఉంటుంది. రైతులకు సరియైన అవగాహన లేకుంటే ఉద్యానవన అధికారులకు గాని తమదృష్టికి తీసుకవస్తే పంటను పరిశీలించి నివారణ కోసం చేపట్టాల్సిన పద్ధతులను వివరిస్తాం.

మురిపిస్తున్న పంట...

జిల్లాలో వర్షాధారంపై ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వేసిన టమాటా పంట రైతులలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. వరుస నష్టాలతో సాగుకు దూరమైన రైతులు ప్రస్తుతం టమాటా ధరలకు రెక్కలు రావటంతో మళ్లీ సాగు చేసేందుకు ఆసక్తి చూపారు. జిల్లాలో వర్షాధారంపై టమాటా సాగుచేసేందుకు ముందుకు వచ్చారు. గత జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు సరియైన అదను కావటంతో సిద్ధంగా ఉంచుకున్న పొలాల్లో టమాటా నాట్లు వేశారు. వర్షాలు వారం రోజులుగా దెబ్బతిసినా కూడా పంట ఆశాజనకంగానే ఉంది. నారు వేయటంతో పాటు సకాలంలో ఎరువులు చల్లుతూ తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సాళ్ళ మధ్యన దంతెలు పడుతూ కలుపు నివారణ చర్యలు చేస్తున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా పూత రావటం, పిందెలు పట్టడం కనిపిస్తోంది.

- జిలాల్లోని నవాబుపేట, వికారాబాద్, పూడూరు, మోమిన్‌పేట్, పరిగి, మర్పల్లి, ధారూరు వంటి వివిధ మండలాల్లో రైతులు టమాటా పంటను అధికంగా సాగుచేస్తున్నారు. పంటలు బాగుండటంతో రైతులు ఎంతో ఆశతో ఉన్నారు.
- వర్షాధారంగా వేసిన టమాటా రావాలంటే దాదాపు ఇంకా నెల రోజులు పట్టవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.
- 25 కిలోల బరువు తూకం కలిగిన టమాటా పెట్టెలు ఎకరానికి సాధారణంగా 400 నుంచి 500 పెట్టెల మేర దిగుబడి వస్తాయి. ధరలు అందుబాటులో ఉంటాయని ఖరీఫ్‌లో వచ్చే టమాటా పంటల కోసం వినియోగ దారులు ఎదురు చూస్తున్నారు.
- మార్కెట్‌లో ప్రతిసారి టమాటాకు ఉన్న ధరలను బట్టి ఇతర కూరగాయలు కూడా ధరల ప్రభావం చూపుతాయి. ప్రస్తుతం మార్కెట్‌లో పచ్చిమిర్చి క్వింటాలుకు రూ.4,500 నుంచి 5,000 వరకు పలుకుతోంది. బీన్స్ ఇతర కూరగాయల ధరలు కూడా సమానంగా పోతున్నాయి. ఏ రకం కూరగాయలు చూసినా ధరలు ఎక్కువగానే ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.


కోతకు వస్తున్న టమాటాలు

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

కొడంగల్, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి రాఘవేంద్రస్వామి ఆలయంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. గత మూడు రోజుల పాటు నిర్వహించిన ఆరాధనోత్సవాల్లో విశేష పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి అక్కశ్రీనివాసమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరహరివాశిష్ట, హన్మంతు రావు, జయతీర్థచారి తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కార్యాలయాల్లో పత్రాలు.. రోడ్డెక్కితే జరిమానాలు..!

రవాణా, తపాలా శాఖ మధ్య తేలని వివాదం ● వాహనదారులకు అందని పత్రాలు

వికారాబాద్: రవాణా కార్యాలయానికి వెళ్లితే.. ప్రతి పనికి ఒక రేటు, ప్రతి రేటుకి కొన్ని ప్రత్యేక సదుపాయాలు. డ్రైవింగ్ లైసెన్స్, సీ బుక్కు, ఇతర ధ్రువపత్రాలు ఏవీ లేకున్నా భారీ జరిమానాలు. అవి చెల్లించకుంటే వాహనం జప్తు. రవాణా శాఖ డబ్బులు వసూలు చేయడంపై చూపిస్తున్న ఉత్సాహం ప్రజలకు సేవలందించడంలో చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వీటన్నింటికీ తపాలా, రవాణా శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల సుమారు 45 రోజులుగా లబ్ధిదారులకు డ్రైవింగ్ లైసెన్లు, సీ పుస్తకాలు అందడం లేదు. దీంతో సుమారు 565 మందికి ఇబ్బందులు తప్పడం లేదు.

జిల్లాలో మొత్తం వికారాబాద్, పరిగి, తాండూరు పట్టణాల్లో మూడు రవాణా శాఖ కార్యాలయాలు ఉన్నాయి. ఆయా కార్యాలయాలకు వచ్చినవారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి చోదక లైసెన్సులు మంజూరు చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్‌కు వస్తే సీ పుస్తకాలు లబ్ధిదారులకు రవాణాశాఖ అందించాల్సి ఉంటుంది. అయితే వీటిని తమ కార్యాలయం నుంచి లబ్ధిదారుడి చిరునామాకు పంపించేందుకు తపాలా శాఖకు చెల్లించాల్సిన రుసుం ముందుగానే వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం రూ.25 నుంచి రూ.30 వరకు ఉంటుంది. ఇలా వసూలు చేసిన మొత్తాన్ని తపాలా శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ మొత్తాన్ని చెల్లించడంలో జిల్లా అధికారులు తాత్సారం చేస్తున్నారు. బకాయిలు పేరుకుపోవడంతో తపాలా శాఖ రవాణా శాఖు తమ సేవలు నిలిపివేసింది. దీంతో జిల్లాలో వాహన చోదక లైసెన్సులు, సీ బుక్కుల బట్వాడా నిలిచిపోయింది. 45 రోజులుగా ఇదే ప్రతిస్థితి నెలకొన్నా రెండు శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

ఎవరి వాదన వారిదే..

జిల్లాలో రవాణా శాఖ దస్త్రాలు లబ్ధిదారులకు చేర్చడంలో తపాలా, రవాణా శాఖలు ఎవరి వాదనను వారే సమర్థించుకుంటున్నాయి. దీంతో సమస్య కొలిక్కి రావడం లేదు. డబ్బులు చెల్లిస్తేనే తపాలా సేవలు కొనసాగిస్తామని ఆ శాఖాధికారులు స్పష్టం చేస్తుండగా సేవలకు సంబంధించిన బిల్లులు వివరిస్తేనే డబ్బులు చెల్లిస్తామని రవాణా శాఖాధికారులు పేర్కొంటున్నారు. దీంతో సమస్య కొలిక్కి రావడం లేదు. ఇక ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

పరిగి

తగిన వివరాలు అందజేయాలి

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో పనిచేసిన వారు, స్థిర నివాసం ఏర్పరుచుకున్న వారు, గతేడాది డిసెంబరు 31 నాటికి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు తమ వివరాలను సాహితీ సమితి పరిగి శాఖకు అందజేయాలని సమితి అధ్యక్ష, కార్యదర్శులు జి. కృష్ణయ్య, కె. శ్రీశైలంలు ఒక ప్రకటనలో కోరారు. వచ్చే నెల 3న ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు మనదేశం మన కర్తవ్యం సమావేశం

పరిగి, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం రోజు మనదేశం మన కర్తవ్యం అన్న అంశంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ వివేకానంద సేవా సమితి పరిగి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి. గోపాల్, ఎం. శ్రీహరిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు సత్యసాయి ధ్యానమందిరంలో జరిగే సమావేశంలో ధార్మికవేత్త డాక్టర్ పి. భాస్కరయోగి, ముఖ్య అతిథిగా ఆంధ్రభూమి సంపాదకులు ఎంవీఆర్. శాస్త్రి, ఆత్మీయ అతిథిగా రాజకీయ విశ్లేషకులు రఘునందన్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు.

పని చేయని ట్యాంకులు.....ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

కుల్కచర్ల, కుల్కచర్ల గ్రామీణ: కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో ఇళ్ళ మధ్యన మురుగు నిలిచిపోతోంది. కొన్ని రోజులుగా ఈ సమస్య ఉన్నా గ్రామ స్థాయి అధికారులు ఏ మాత్రం చొరవ చూపడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన కుల్కచర్లలో మురుగు సమస్యలు తీవ్రంగా కనిపిస్తున్నాయి. అన్ని గ్రామ పంచాయతీల కంటే కుల్కచర్లకు ఎక్కువ నిధులు మంజూరైనా కూడా పనులు మాత్రం అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. వర్షాకాలంలో ప్రధానంగా ఉండే మురుగు సమస్యపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. గ్రామ స్థాయి అధికారికి సమస్యను పలుమార్లు విన్నవించినా తనకు ఏమీ పట్లనట్లుగా వ్యవహరిస్తున్నారంటున్నారు గ్రామ ప్రజలు. కనీసం మండల స్థాయి అధికారులైనా చొరవ తీసుకుని గ్రామంలోని మురుగు వ్యవస్థను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో నిలిచిన మురుగు

గాలులు వీస్తే పడిపోతాయి

సాల్వీడ్, కుల్కచర్ల గ్రామీణ: సాల్వీడ్ గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. గత సంవత్సర కాలంగా ఇదే పరిస్థితి ఉన్న విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారంటున్నారు స్థానికులు. నియంత్రిక ఏర్పాటు చేసి ఉన్న విద్యుత్ స్తంభాలకు పగుళ్ళు ఏర్పడ్డాయి. వాటిని తీగల సహాయంతో నామమాత్రంగా కట్టి ఉంచారు. ఎక్కువగా వేగవంతమైన గాలులు వీస్తే తీగలు తెగిపడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా నియంత్రిక ఇళ్ళ మధ్యన ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి. విద్యుత్ సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నూతనంగా స్తంభాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


సాల్వీడ్‌లో కూలే స్థితిలో విద్యుత్ స్తంభాలు

ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలి

బండవెల్కిచర్ల, కుల్కచర్ల గ్రామీణ: బండవెల్కిచర్లకు వెళ్ళే మార్గంలో పాంబండ దేవాలయం దగ్గర ఉన్న ట్యాంకు నిరుపయోగంగా మారింది. దీంతో దేవాలయ ప్రాంగణంలో వివాహాలు, పూజలు జరిపించి అన్నదానాలు ఏర్పాటు చేయాలంటే ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా ట్యాంకును వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ఉత్సవాల సమయంలో కూడా నీటి కొరత ఏర్పడుతుంది. నీటి సౌకర్యం ఉన్నా కూడా ట్యాంకును వినియోగంలోకి తీసుకురావడం లేదు. ఇప్పటికైనా దేవాలయ అధికారులు స్పందించి ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.


పాంబండ దగ్గర వృథాగా మారిన ట్యాంకు

బోరుకు మరమ్మతులు చేపట్టండి

అంతారం, కుల్కచర్ల గ్రామీణ: అంతారం ప్రధాన చౌరస్తాలో ఉన్న తాగునీటి ట్యాంకు వృథాగా మారింది. ట్యాంకు ప్రధాన చౌరస్తాలో ఉండటం వలన ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉండేది. రోడ్డు విస్తీర్ణం చేపట్టడం వలన ఇక్కడ ఉన్న బోరు పూర్తిగా నిరుపయోగంగా మారింది. గత కొన్ని నెలలుగా ఇదే సమస్య ఉన్నా అధికారులు మాత్రం చొరవ చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బోరుకు మరమ్మతులు చేపట్టి ట్యాంకులోకి నీటిని పంపించేలా ఏర్పాట్లు చేయాలంటున్నారు. వేలు ఖర్చు చేసి నిర్మించిన ట్యాంకులు మండల పరిధిలో చాలా వరకు వృథాగా కనిపిస్తున్నాయి. వృథాగా మారిన ట్యాంకులను వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.


అంతారం ప్రధాన చౌరస్తాలో వృథాగా ట్యాంకు


షాక్‌కు గురైన పశువులకు వైద్యం చేస్తూ...

మూగజీవాలకు శాపం

దోమ, న్యూస్‌టుడే: గుత్తేదారుల నిర్లక్ష్యం మూగజీవాలకు శాపంగా మారుతోంది. దోమ మండలం బాసుపల్లిలో 11 కేవీ నియంత్రికను ఏర్పాటు చేశారు. దీనికి మూడు సపోర్టు వైర్లు లాగారు. కానీ మధ్యలో విద్యుత్తు సరఫరాను నియంత్రించే పరికరం అమర్చలేదు. దీంతో చిన్న పాటి చినుకులు పడినా నియంత్రిక నుంచి లాగిన సపోర్టు వైర్లకు షాక్ వస్తుంది. పశువులు మేస్తూ తీగలకు తగలడంతో పక్షం రోజుల క్రితం ఓ గేదెకు షాక్ తగిలింది. ఇదే గ్రామానికి చెందిన రైతు జయప్పకు చెందిన రెండు ఆవులు కూడా షాక్‌కు గురయ్యాయి. గమనించిన రైతు ఇతరుల సహాయంతో తాడు పట్టి లాగడంతో ప్రాణాలతో బయటపడ్డాయని తెలిపారు. అయితే షాక్ కారణంగా బలహీనమై పాల దిగుబడిపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.


ప్రమాదకరంగా ఉన్న నియంత్రిక

రక్త నమూనా గ్రూపు తెలిసి ఉండాలి


సాల్వీడ్‌లో రక్త నమూనా గ్రూపు తెలిపే కార్డుల పంపిణీ

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ తమ రక్త నమూనా గ్రూపు తప్పక తెలిసి ఉండాలని యంగ్ లీడర్స్ మండల కో ఆర్డినేటర్ లక్ష్మణ్ అన్నారు. యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో సాల్వీడ్ గ్రామంలో ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అత్యవసర సమయాలల్లో రక్తం ప్రాణాలను నిలుపుతుందన్నారు. ప్రమాదం జరిగిన తరువాత రక్తం అందక చాలా మంది మరణిస్తున్నారన్నారు. మన రక్త నమూనా గ్రూపు ఏదో తెలుసుకోవడం ద్వారా అత్యవసర సమయంలో ఇతరులకు దానం చేయవచ్చునని ఆయన తెలిపారు. రక్తాన్ని దానం చేయడంలో ఎలాంటి అపోహలకు గురి కారాదని ప్రజలకు సూచించారు. తరచుగా రక్తాన్ని దానం చేయడం ద్వారా మనలో వ్యాధి నిరోధక శక్తి పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో 237 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు గ్రూపును తెలిపే కార్డును వారికి అందించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ చందు, గ్రామ ప్రజలు కొండయ్య, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పోస్టులను భర్తీ చేయండి

పరిగి, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పరిగిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న రూ.1700 కోట్ల బోధనా రుసుంను విడుదల చేయాలని, ఉపకార వేతనాలను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థకు స్వస్తి పలికి ఇంటర్ విద్య కూడా ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రవేశ ప్రక్రియను చేపట్టాలని అన్నారు. డిగ్రీ ఫీజులు తగ్గించి రూ.10వేల వరకు ఉపకార వేతనాలు పెంచాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, ఏబీవీపీ నాయకులు చంద్రకాంత్, జగన్, వెంకట్, అనంతరాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నర్సింహ

కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

ఎన్కెపల్లి(పూడూరు): కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎస్సై అంజనేయులు చెప్పారు. మండల పరిధిలోని ఎన్కెపల్లి శివారులో ఉన్న ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో గురువారం కళాశాల వార్షికోత్సవ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఛాత్రోపాధ్యాయుల పైనే ఉందని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని చదువుకున్నారని మంచి స్థాయిలో రాణించి ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు. స్థానిక ప్రిన్సిపల్ జీవన్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ఆశయం నెరవేర్చుకునేందుకు కష్టపడి సాధించాలని సూచించారు. చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాల్‌రెడ్డి, నజీర్, వెంకటేశ్, కరుణాకర్‌రెడ్డి, సురేందర్ ఉన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై అంజనేయులు


రమణాచారికి జ్ఞాపికను అందజేస్తున్న పరిగి బ్రాహ్మణ సంఘ నాయకులు


పాల్గొన్న బ్రాహ్మణ మహిళలు

బ్రాహ్మణులకు చేయూతనివ్వండి

పరిగి, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సంక్షేమ సంఘం పరిగి శాఖ ఆధ్వర్యంలో గురువారం కొప్పుల అనంతరెడ్డి కల్యాణ మండపంలో జిల్లా స్థాయి బ్రాహ్మణుల సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి. రమణాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పరిగి బ్రాహ్మణ సంఘం నాయకులు జ్ఞాపికను అందజేశారు. బ్రాహ్మణ సంక్షేమానికి తగిన చేయూత నివ్వాలని ఈ సందర్భంగా వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80081 14462
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. 80085 64447 76800 75319
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

పరిగి

డీలర్‌కు అదనపు బాధ్యతలు

ఐనాపూర్(దోమ), న్యూస్‌టుడే: దోమ మండలం ఐనాపూర్‌లో పౌర సరఫరాల (రేషన్ షాపులు) దుకాణాలు రెండున్నాయి. ఇటీవల దుకాణం నం-17 డీలరు ధనేశ్వర్ ప్రవేటు కార్డులు ఇచ్చి రూ.10 వసూలు చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తాత్కాలికంగా తప్పించినట్లు ఐఆర్ఐ సురేష్ తెలిపారు. గురువారం స్థానిక డీలర్ అనిత (షాపు నంబరు-16)కు ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరకులు అందించాలని డీలరుకు సూచించారు.


వివాహ మహోత్సవ శుభాకాంక్షలు
మీ బంధువులకు,
శ్రేయోభిలాషులకు, వివాహ
శుభసమయంలో వినూత్న కానుక
నవీన రీతిలో అందించండి. ఆహ్వానాలు,
శుభాకాంక్షలు, ధన్యవాదములు
ఈనాడులో తెలియజేయాలుకుంటున్నారా?
ప్రకటనల కోసం ఈనాడు ఏజెంట్‌ను
సంప్రదించండి. వివరాల కోసం
ఈ నెంబర్‌కి ఫోన్ చేయండి
Cell:99086 62224
జి.ఎస్.టి. 5% అదనం

నులిపురుగు నివారణ మాత్రలను తప్పక వేయించాలి


బొంరెడ్డిపల్లిలో మాత్రలను వేయిస్తున్న ప్రధానోపాధ్యాయుడు


దిర్సంపల్లిలో మాత్రలు ఇస్తున్న డా.కృష్ణ


అనంతసాగర్‌లో మాత్రలను పంపిణీ చేస్తున్న వెంకటయ్య

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: చిన్నారులకు నులి పురుగు నివారణ మాత్రలను తప్పకుండా వేయించాలని బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో చిన్నారులకు మాత్రలను వేయించారు. పాఠశాలలో చిన్నారులకు మాత్రలను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే వారు చక్కగా చదువుకునే వీలుంటుందని వివరించారు. భోజనం చేసే ముందర చేతులు కడుక్కునేలా తగు చర్యలు తీసుకుంటున్నామని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అంతేకాకుండా ఇళ్ళ దగ్గర కూడా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకుని చేతులు కడిగిన తరువాతే భోజనం చేసే విధంగా చూడాలన్నారు. నులిపురుగులతో విద్యార్థులు అనారోగ్యానికి గురై చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా మణెమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు మండల విద్యాధికారి హబీబ్, వైద్యాధికారి మురళీకృష్ణలు పంపిణీ చేశారు. పాఠశాలలో ఉన్న అయిదు వందల మంది విద్యార్థులకు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. వీటిని వేయడం వల్ల విద్యార్థులకు ప్రయోజనకరమని అన్నారు. నులి పురుగులను నివారిస్తే రక్తహీనత రాదన్నారు. మూత్ర విసర్జన అనంతరం చేతులను శుభ్రం చేసుకోవాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదని అన్నారు. ఇలా చేయడం వల్లనే నులి పురుగులు పిల్లల్లో ఏర్పడటానికి కారణం అవుతాయని చెప్పారు. ప్రస్తుతం ఈ మాత్రలను వేయడం వల్ల అలాంటి వాటికి చెక్‌పెట్టవచ్చని సూచించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బడికి వెళ్లని వారికి కూడా వీటిని అందజేస్తామని అన్నారు. వీటిని పంపిణీ చేసేందుకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు తగిన శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలని వారు కోరారు.

కుల్కచర్ల గ్రామీణ: మండల పరిధిలోని అనంతసాగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, అంగన్‌వాడీ కార్యకర్త గౌసియాబేగం తదితరులు పంపిణీ చేశారు. మాత్రల పంపిణీ అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడంలో ఈ మాత్రలు దోహదం చేస్తాయని అన్నారు. రక్తహీనతను నివారిస్తాయని వివరించారు. ప్రతి రోజు భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తాము తరచూ పాఠశాలలో ఇలాంటి వాటిపై అవగాహనను కల్పిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలను పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

దిర్సంపల్లి (దోమ): నట్టల నివారణకు మాత్రలు వేయాలని దోమ ప్రాథమిక వైద్యాధికారి డా.కృష్ణ అన్నారు. గురువారం దోమ మండలం దిర్సంపల్లి, దోమ, మోత్కూర్, పాలేపల్లి, కిష్టాపూర్, దాదాపూర్, ఐనాపూర్ తదితర గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ రఘుసింగ్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణధనేశ్వర్, పురందాసు తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల గ్రామీణ: వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చునని ఏఎన్ఎం ప్రమీల అన్నారు. గురువారం బండవెల్కిచర్ల గ్రామంలోని న్యూ రవీంద్ర భారతి పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. భోజనం చేసే ముందర చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం ద్వారా మనం తినే ఆహారంతో పాటుగా సూక్ష్మజీవులు లోపలికి వెళ్ళి రోగాలను కలిగించడం జరుగుతుందని వివరించారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికీ ఈ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నులిపురుగుల వలన రక్తహీనత, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేకపోవటం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఆమె తెలిపారు. చిన్నారులు చేతులు కడుక్కునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నులిపురుగు నివారణ మాత్రలను అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు పాఠశాలల్లో అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.


కుల్కచర్ల ఉన్నత పాఠశాలలో మాత్రల పంపిణీ


హాజరైన విద్యార్థులు


బండవెల్కిచర్లలో చిన్నారులకు మాత్రలు వేస్తున్న ఏఎన్ఎం

గ్రీన్ కార్డుతో డబ్బు జమ



బ్యాంకు వారు జారీచేస్తున్న గ్రీన్ కార్డు

దోమ: వృద్ధులు తమ ఖాతాల్లో డబ్బు జమ చేయాలంటే వేలిముద్ర పడదు. నిరక్షరాస్యులైతే ఓచర్ రాయాలి. కానీ చదువురాక రాయలేక ఇతరులపై ఆధార పడాల్సిన పరిస్థితి. ఇందుకు చదువుకున్న వారిని బతిమాలితేకానీ రాసివ్వడం కష్టం. అందులోనూ ఎవరి పనిలో వారు తీరిక లేకుండా ఉంటారు. ఇక రాశాక తప్పులు దొర్లితే మరొకరిని అడుక్కోవలసిన పరిస్థితి తప్పేది కాదు. దీంతో సమయం వృథా. సకాలంలో పని జరగక ఇబ్బందులు తప్పేది కాదు. ఇక నుంచి ఆ ఇబ్బందులు తీరనున్నాయి. ఎందుకంటే ఎస్‌బిఐ బ్యాంకు సేవల్లో భాగంగా వినియోగదారులకు గ్రీన్ క్రెడిట్ కార్డు (జీసీసీ) ఇస్తుంది. ఒక్కసారి ఈ కార్డు తీసుకుంటే ఓచర్ రాయాల్సిన పని ఉండదు. ఏటీఎం మాదిరి కార్డు ఇస్తే చాలు రూ.25 వేల వరకు తీసుకుంటుంది. అందుకు సంబంధించిన రసీదు ఇస్తుంది. ఇక నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా దీన్ని వినియోగించుకోవచ్చని దోమ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ ఉష తెలిపారు. ఓచర్ల కొరతతో వినియోగదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలు నిత్యం తమ ఖాతాల్లో పొదుపు సొమ్ము జమచేసుకోవడానికి వస్తారు. అందుకు ఈ కార్డును వినియోగించుకుంటే ఎంతో మేలని సూచించారు.

అన్ని పత్రాలు కలిగి ఉండాలి


పత్రాలను పరిశీలిస్తున్న దుర్గాదాసు

పూడూరు, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనల ప్రకారం తగిన పత్రాలను కలిగి ఉండాలని రవాణాశాఖ జిల్లా అధికారి దుర్గాదాసు పేర్కొన్నారు. హైదరాబాద్- బీజాపూర్ అంతర్ రాష్ట్ర రహదారి మన్నెగూడ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. సామర్థ్యానికి మించి బరువు కలిగి ఉండడం, ఆటోలు ఇతర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవడం మూలంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని అతివేగాన్ని అరికట్టేందుకు నూతన నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎప్పటికప్పుడు వాహనాలను తనిఖీలు చేస్తూ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పలు వాహనాలను ఆపి పత్రాలను, చోదకుల లైసెన్సులను పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా బీమా కలిగి ఉండాలని సూచించారు.

జాతీయ భావాలను అలవరచుకోవాలి


పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

పరిగి, న్యూస్‌టుడే: యువత జాతీయ భావాలను అలవరచుకోవాలని హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షుడు మధుకర్, రాష్ట్ర హిందూజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు లలిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కిరణ్ అన్నారు. గురువారం హిందూ జనశక్తి ఆధ్వర్యంలో స్థానిక అనంతరెడ్డినగర్ కాలనీలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. పోటీలతో యువతలో ఐక్యత వస్తుందని అన్నారు. చెడు మార్గాల్లో నడవకుండా ఉండేందుకు ప్రయత్నించాలని కోరారు. నేటి సమాజంలో హిందూ యువత జాతీయ భావాలను కలిగి ఉండాలని కోరారు. సమాజోద్ధరణకు పాటుపడాలని ఐక్యత చాటేందుకు క్రీడా పోటీలను తరచుగా నిర్వహిస్తామన్నారు. గెలుపు ఓటములు సహజమని పోటీ పడేందుకు ప్రయత్నించాలని అన్నారు. కార్యక్రమంలో మండల భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రాముయాదవ్, కార్యదర్శి రాంచంద్రయ్య, మండల శాఖ అధ్యక్షుడు పెంటయ్య గుప్త, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే మార్పు


దీక్షలో పాల్గొన్న సుధాకర్ తదితరులు

పరిగి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొనసాగుతున్న దోపిడీ పాలన అంతమొందించేందుకు సామాజిక ఉద్యమాలు కొనసాగాలని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. సామాజిక తెలంగాణ కోరుతూ స్థానిక బస్టాండు ఎదురుగా జరిగిన దీక్షలో పాల్గొని ప్రసంగించారు. ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు వేదికగా ప్రతి జిల్లాలో ధర్నా చౌక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు చందాస్, ఇంటిపార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రామన్న, నాయకులు సునీల్‌కుమార్, దేవదాస్, దస్తయ్య, అంజి, రమేష్‌బాబు, వెంకటేష్, నర్సింలు, బాలయ్య, నందకుమార్, క్రిష్ణ, చెన్నయ్య పాల్గొన్నారు.

సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

పూడూరు: పూడూరు సమీపంలోని సాయి మందిరం ఆవరణలో గురువారం జరిగిన వైద్య శిబిరానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. శ్రావణమాసం కావడంతో అధిక సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం వేళలో బాబాకు హారతి కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగిన వైద్య శిబిరంలో 240 మంది వైద్యపరీక్షలు పొందారు. కంటికి శస్త్రచికిత్స అవసరమున్న 18 మందిని గుర్తించి నగరానికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పార్వతి, రేఖ, నరేందర్, సిబ్బంది రాజు, లక్ష్మి, సుశీల ఉన్నారు.

జిల్లాలో జోరు వాన

వికారాబాద్ టౌన్: జిల్లాలో బుధవారం జోరువాన కురిసింది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. మర్పల్లి 5.2 మి.మీ. మోమిన్‌పేట 6.2 మి.మీ. నవాబుపేట 12.2 మి.మీ. వికారాబాద్ 44 మి.మీ. పూడూరు 42.4 మి.మీ. పరిగి 2.6 మి.మీ. కుల్కచర్ల 4.4 మి.మీ. దోమ 3.2 మి.మీ. బొంరాస్‌పేట 2.2 మి.మీ. ధారూర్ 56.4 మి.మీ. బంట్వారంలో 7.2 మి.మీ. పెద్దేముల్ 27.4 మి.మీ. తాండూరు 10 మి.మీ. యాలాల 3 మి.మీ. దౌల్తాబాద్‌లో 2.4 మి.మీ. బషీరాబాద్, కొడంగల్‌లలో వర్షం కావడం లేదు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 335/- చిల్లర ధర రూ॥ 3.95 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 61/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

WANTED DEALERS/AGENTS

AYHC GMP ఫార్మసీ చైల్డ్ హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ మా అనుబంధ మెడికల్ షాప్స్‌లో సప్లై 40% ఆదాయం మీ పెట్టుబడిపై 8500906282.

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెన్నై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

సత్యదేవ- ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 95810 56713.

ARCHITECT & ENGINEERS

HMDA/ GHMC/ DTCP. Building Plans & Designs, Layout Permissions Online Submissions / Approvals LRS Shortfalls. 9030745554.

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలకల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడిన వారు సైతం. 9989274075/9030102200.

FLAT FOR SALE

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

HOUSE FOR SALE

వికారాబాద్ చౌదరికాలనీలో మెయిన్‌రోడ్డుకు షట్టరు పైఅంతస్తులో ఆఫీస్‌రూం, పోర్షన్లు కలిగిన East Face G+1. భవనం అమ్మడానికి ఉన్నది. ✆ 9182838411, 7702206612

LAND FOR SALE

LANDS at SHANKAR-PALLY with all kinds Of Development and Conversion 1/2 And 1 Acre available For Sale Sasidhar 7660891177, 040- 65888028.

పులిమామిడి గ్రామము కందకూరు మండలము మహేశ్వరంకు 5 కిలోమీటరు 2 ఎకరముల భూమి అమ్మకమునకు కలదు. 7729864696/ 7729864696

PLOT FOR SALE

237 Square Yards Plot for Sale. Opp: Brungi International School, Naskal Roads, Vikarabad. Cell: 8106064723

Medchal Open Plot 518 Sq.Yards behind Bus depot, West Face, 15,000/- per Sq. Yds, Negotiable. Phone: 9391002354, Con: 8 am to 9 pm.

బెంగుళూరు హైవే ఫేసింగ్ @ షాద్‌నగర్ ఫ్యూచర్ స్మార్ట్ సిటీకు అతి సమీపంలో DTCP అప్రూవుడ్ వెంచర్‌లో అతి తక్కువ ధరకే ఫ్లాట్ సొంతం చేసుకునే సువర్ణ అవకాశం. ✆ 9533612357.

వరంగల్ హైవే బీబీనగర్, భువనగిరికి దగ్గరలో చ॥గ॥ 1849/- 150, 300 చ॥గ॥ ప్లాట్స్‌తో శ్రీగంధం మొక్కలతో చుట్టూ 7 అ॥ గోడతో కూడిన ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: 9133332051

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటిస్థలం హైదరాబాద్ (రామోజీ ఫిలింసిటీ) చౌటుప్పల్ సమీపంలో NH-9, క్లి॥టైటిల్, స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444.

అమరావతికి అతి చేరువలో విజయదుర్గ ఎస్టేట్స్ వారి CRDA అప్రూవల్ కలిగిన ఇండ్ల స్థలములు తక్కువలో అమ్మకానికి కలవు. ✆ 97039 22228, 73967 19776.

"30 గ్రా. బంగారు గాజులు ఫ్రీ" ప్లాటు కొనినా, కొనిపించినా- అమరావతికి 5 KM ఔటర్ రింగ్‌రోడ్డుకి 1/2 KM, తారురోడ్డు ఫేస్, ఇళ్ళమధ్య. 48 నెలల్లో డబుల్ ఎగ్రిమెంట్‌తో. ✆ 96662 88212.

JOBS

Wanted Finance Executives Contact: Srikrishna Finance at Shadnagar, Sangareddy, Chanda Nagar. 7997032955/ 8142232484.

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

UBER Bike Taxi: మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మినెంట్ జాబ్స్ కలవు. (Males) ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

ప్రముఖ రెడీమేడ్ మ్యాన్‌ఫాక్చరింగ్ కంపెనీ కొరకు ఆపరేటర్స్ 20 No's, క్వాలిటీ కంట్రోలర్స్ -2, టెక్నీషియన్స్ -2 కావలెను. ఉచిత వసతి కలదు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90307 52911.

DRIVERS

Wanted Drivers for Cabindians with/ without Badge Number, Minimum 3 Years Experience in Cab Services ✆ 9581893229

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్సు & Gunmen కావలెను. గార్డ్స్‌కి జీతం: 11,000/- & గన్‌మెన్‌కి జీతం: 20,000/- & ఆపైన ఫ్రీ ఫుడ్ కలదు. ✆ 9966682926/ 9949182267.

TOURS & TRAVELS

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టీ+బో 9000/- సం: 9493609403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి

వికారాబాద్ జిల్లా పేజీలో

Colour ప్రకటన రూ. 600/-

B/W ప్రకటన రూ. 400/- మాత్రమే

జి.ఎస్.టి. 5% అదనం.

Contact : 10 AM to 6 PM

80081 14462,

నమూనా ప్రకటన

SIZE:3X5



బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు కె.వి.రమణాచారి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రమణాచారి

పరిగి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌ను ఏర్పాటు చేసిందని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ సంఘం పరిగి శాఖ ఆధ్వర్యంలో గురువారం కొప్పుల అనంతరెడ్డి కల్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి బ్రాహ్మణుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాలతో అస్తిత్వాన్ని కోల్పోతున్న బ్రాహ్మణులను బ్రాహ్మణ పరిషత్ అక్కున చేర్చుకుని అండగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులకు ఇతోధికంగా విద్యారుణాలను అందజేస్తామని ఇందుకోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యకు రూ.10. లక్షలు ఇస్తే తెలంగాణ ప్రభుత్వం రూ.20లక్షలు అందజేస్తోందని అవసరమైతే నిబంధనలను మరింత సరళతరం చేస్తామన్నారు. కుటీర పరిశ్రమల స్థాపనకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రూ.5లక్షల ప్రాజెక్టుకు రూ.3.75 లక్షలు రాయితీ లభిస్తుందని అన్నారు. అన్నిచోట్లా బ్రాహ్మణ భవనాలు, కల్యాణ మండపాలు నిర్మించి వసతి సదుపాయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్థోమత లేని ఆడపిల్లలు పెళ్లికోసం ఉంటే కార్తీక మాసంలోగా వారి వివాహాలు కూడా చేస్తామని ప్రకటించారు.

అర్చకుల వేతనాలు త్వరలో పెంపు

దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకుల వేతనాలు కూడా పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలకు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలకు త్వరలోనే ప్రభుత్వం పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. స్వయం ఉపాధి శిక్షణ కోసం యువత ముందుకు వస్తే శిక్షణ అనంతరం అపోలో ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.85లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఉపసభాపతి కె.హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బ్రేవరేజెస్ ఛైర్మన్ దేవీ ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఆత్మగౌరవంగా బతికేందుకు సీఎం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సంయుక్త పాలనాధికారి సురేష్ పొద్దార్ మాట్లాడుతూ చట్టాలతో బ్రాహ్మణులు భూములు కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఉచితంగా న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువు మృత్యుంజయ శర్మ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడేది బ్రాహ్మణ జాతి అని దానిపై సమాజం ఆధారపడి ఉందని చెప్పారు. ప్రధాన కార్యదర్శి హనుమంతాచారి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలు గ్రామస్థాయికి చేరే విధంగా పరిషత్ కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ రాఘవేందర్‌రావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి బ్రాహ్మణులు అస్తిత్వాన్ని కోల్పోతున్నారని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. సిద్ధాంతి పార్థసారథి మాట్లాడుతూ బ్రాహ్మణులను బీసీలుగా గుర్తించి రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. తాలుకా అధ్యక్షుడు జి.విజయరావు మాట్లాడుతూ బ్రాహ్మణ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు, సహకార సంఘం అధ్యక్షుడు కె.శ్యాంసుందర్‌రెడ్డి, పరిగి, దోమ, ఐనాపూర్ సర్పంచులు విజయమాల, రాధాబాయి, రాఘవేందర్‌రావు, బ్రామ్మహ్మణ సంఘం నాయకులు గోపాలశర్మ, మత్స్యరాజ శ్రీనివాస్, వాసుదేవరావు, వివేకానందరావు, అరవింద్‌రావు, కిషన్‌రావు, ప్రవీణ్‌జోషి, పద్మనాభం, క్రిష్ణ, కరణం దత్తాత్రేయరావు, కిషన్‌రావు, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.


పరిగిలో బ్రాహ్మణుల ప్రదర్శన

తూకాల్లో మోసం చేస్తే చర్యలు తప్పవు

మోమిన్‌పేట: తూకాల్లో మోసం చేస్తే చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి పద్మజ అన్నారు. గురువారం మోమిన్‌పేట పౌరసరఫరా గోదాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తూకాల్లో ఎలాంటి మోసాలు లేకుండా ఉండేందుకు ప్రతి డీలర్‌కు ఎలక్ట్రానిక్ తూకాలను పంపిణీ చేశామన్నారు. త్వరలోనే పౌరసఫరాల గోదాంలకు ఎలక్ట్రానిక్ తూకాలు అందచేస్తామన్నారు. ఎక్కడైనా తూకాల్లో మోసం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలతో లబ్ధిదారులకు సరకులను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం అందించే నిత్యవసర సరకులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షహదాబేగం, ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


గోదాంను పరిశీలిస్తున్న పౌరసరఫరాల అధికారిణి

సీపీఎస్ రద్దుకు అంతా ఏకం కావాలి

వికారాబాద్ టౌన్: సీపీఎస్ రద్దుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు అందరూ ఏకం కావాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం అన్నారు. గురువారం వికారాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు అనాటి ప్రభుత్వాలు సీపీఎస్ అమలు చేయడానికి ప్రయత్నిస్తే అని ప్రజా సంఘాలు అడ్డుకున్నాయని, యూపీఏ ప్రభుత్వం దీన్ని అమలు చేసిందన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో ఉద్యోగుల భద్రతకు భరోసా ఇస్తామని చెప్పి సీపీఎస్‌ను అమలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, నాయకులు కిష్టయ్య, వినోద్‌కుమార్, గోపాల్, శంకర్, ఉమేష్, రత్నం, పరమేష్, మాణిక్యం, అనిత, కరుణ, రాములు, అజయ్, శివలీల, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

వర్షాకాలంలో వృథా..

వేసవిలో ట్యాంకర్లతో సరఫరా

తాండూరు గ్రామీణ: తాండూరు మండలం కోటబాస్పల్లిలో ట్యాంకు నుంచి గురువారం మధ్యాహ్నం గంటల తరబడి తాగునీరు ఇలా వృథాగా పోయింది. ట్యాంకు నిండి తాగునీరు కారడం.. వృథా కావడం ఇలా తరుచూ జరుగుతోందని స్థానికులు తెలిపారు. గ్రామంలో వేసవిలో బోర్లు ఒట్టిపోయి రెండు సంవత్సరాలుగా నిత్యం ఎనిమిది ట్యాంకర్లతో గ్రామస్థుకు తాగునీరు సరఫరా చేశారు. ఈ ఏడాదిలో జూన్ నెలాఖరు వరకు ట్యాంకర్ల నీరే దిక్కు అయ్యింది. అందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రూ.3.67లక్షల బిల్లు చెల్లించారు. గతేడాది రూ.5లక్షలకు పైగా చెల్లింపులు చేశారు. వేసవిలో తాగునీటి సరఫరాకు రూ.లక్షలు ఖర్చుచేస్తున్న అధికారులు, బిల్లులు పొందుతున్న ప్రజాప్రతినిధులు వర్షాకాలంలో తాగునీటిని వృథాగా వదిలేస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

క్లిక్... క్లిక్


ట్యాంకు నుంచి వృథాగా పోతున్న తాగునీరు

ముంగిట గడువు.. గమ్యానికి పరుగు!



సాయిపూరులో శౌచాలయ నిర్మాణానికి తవ్విన గుంతపై వేసిన శ్లాబ్



నిర్మాణానికి అధికారులు సమకూర్చిన సామగ్రి

(మొదటిపేజీ తరువాయి) దరఖాస్తులు చేసుకోగా, అందులో 1300 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించారు. అయితే రెండేళ్లలో 900 నిర్మాణాలు పూర్తి చేశారు. మరో 200 వరకు నిర్మాణంలో ఉన్నాయి. మరో 200 ప్రారంభానికి నోచలేదు. ఒక వైపు గడువు ముంచుకొస్తుండడంతో అధికారుల్లో ఆందోళన మొదలైంది.

ప్రత్యామ్నాయ మార్గాలతో..

ఇసుక కొరత ఉండడంతో పురపాలక అధికారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నారు. సాధారణంగా మరుగుదొడ్లు నిర్మించేందుకు గుంతలు తవ్వి వాటిని ఇటుకలతో కట్టి సెప్టిక్ ట్యాంకులను నిర్మిస్తారు. ఇలాగైతే లక్ష్యం చేరుకోలేమని అధికారులు గుంతలను ఇటుకలతో కట్టకుండా సిమెంటుతో తయారు చేసిన రింగులను ఏర్పాటు చేసి గోడలను తేలిక పాటి ఇటుకలతో చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ పద్ధతితో వారం రోజులు పూర్తి స్థాయి శౌచాలయం నిర్మించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

నిర్మాణ బాధ్యతతో..

గడువు ముంచుకొస్తుండడంతో శౌచాలయ నిర్మాణ బాధ్యతను పురపాలిక అధికారులు తీసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.12వేలలోనే నిర్మాణానికి అవసరమయ్యే సామగ్రి అందజేసి నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. లబ్ధిదారులు స్థలాలు చూపిస్తే చాలు నిర్మిస్తామని అవగాహన కల్పిస్తున్నారు.

ప్రైవేట్ నిర్మాణాలు నిలిపివేత...

లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు పట్టణంలోని ప్రైవేట్ నిర్మాణాలను నిలిపివేశారు. మేస్త్రీలను శౌచాలయాల నిర్మాణాను చేపట్టాలని కోరారు. ఇందుకు వారు అంగీకరించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలో మొత్తం 30మంది ప్రైవేట్ మేస్త్రీలు వీటి నిర్మాణాలు చేపట్టనున్నారు.

అందరి సహకారంతో చేరుకుంటాం

శ్రీనివాస్, ఏఈ పురపాలక సంఘం, తాండూరు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆగస్టు 15 లోపు ఇంటింటికీ వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణాలు చేపట్టి పట్టణంలో బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధాన్ని అమలు చేస్తాం. ఇందు కోసం ప్రైవేట్ నిర్మాణాలు కూడా ఆపి వేయాలని మేస్త్రీలను కోరాం. ఇందుకు కొందరు అంగీకరించారు. వారి సహకారంతో లక్ష్యాన్ని సాధిస్తాం. లబ్ధిదారులు కూడా సహకరిస్తే సులువు అవుతుంది.

కాగ్నాలో ఇసుక దోపిడీ!

(మొదటిపేజీ తరువాయి) అడ్డుకోవాలని కోరుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ప్రతి రోజూ 30 నుంచి 40 ట్రాక్టర్ల మేర ఇసుకను తోడేసి నది ఒడ్డున కుప్పగా పోస్తున్నారు. అక్కడి నుంచి లారీలు, టిప్పర్ల ద్వారా కర్ణాటకకు తరలించేస్తున్నారు. వారి ఆగడాలు తగ్గకపోవడంతో కొందరు రైతులు గురువారం ఇసుక రవాణాను అడ్డుకునేందుకు వెళ్లారు. వారిని చూసిన అక్రమార్కులు తమ ట్రాక్టర్లను తీసుకొని పారిపోవడం గమనార్హం.

నిఘా పెట్టి రవాణాను అరికడతాం

–వెంకటయ్య, తహసీల్దార్ బషీరాబాద్

కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో కాగ్నానది ఉంది. మరోసారి సర్వే చేసి పక్కాగా హద్దులు పాతుతాం. మన పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అరికడతాం. నిఘా పెట్టి వాహనాలను స్వాధీనం చేసుకుంటాం. అన్నిశాఖల సహకారంతో అక్రమ ఇసుక రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటాం.



తెలంగాణ పరిధిలోకి వచ్చే కాగ్నానది ఇసుక తోడేసి ఇలా..



తరలించేందుకు కుప్పగా వేసిన ఇసుక

స్థలం ఖరారు... పనులదే ఆలస్యం

(మొదటిపేజీ తరువాయి) త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిపాలనా కార్యాలయానికి అనువైన మూడు ప్రదేశాలను జిల్లా అధికారులు ప్రతిపాదించారు. జిల్లా మంత్రి మహేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు సంజీవరావు, కాలె యాదయ్య, యాదవరెడ్డి, టీఆర్ఆర్, జిల్లా ఉన్నతాధికారులు ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. ప్రతిపాదనల్లో అందరికి ఆమోద యోగ్యమైన స్థలం కేటాయించడానికి ప్రభుత్వానికి కొంత సమయం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం కార్యాల సముదాయం నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేశారు. కలెక్టరేట్, జిల్లాపరిషత్తు కార్యాలయాలు, సిబ్బంది నివాస సముదాయం నిర్మాణానికి దారి సుగుమమైంది. వికారాబాద్-పరిగి రహదారిలో పోలీసు శిక్షణ కేంద్రం సమీపంలో మొత్తం 47.3 ఎకరాల విస్తీర్ణంలోని అసైన్డ్ భూములను ఎంపిక చేశారు. ఇందులో సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో కలెక్టర్ కార్యాలయానికి కేటాయించగా మరో 25 ఎకరాల వరకు జిల్లా పరిషత్తు, సిబ్బంది నివాస సముదాయానికి కేటాయించారు. ఇందులో ఇప్పటికే రైతుల నుంచి 22 ఎకరాల భూములకు సంబంధించిన దస్త్రాలు ఒక కొలిక్కి వచ్చాయి. జిల్లా పాలనాధికారి కార్యాలయానికి సంబంధించి సుమారు 19 ఎకరాల వరకు రహదారులు భవనాల శాఖ అధికారులకు అప్పగించారు.

ప్రతి ఎకరాకి 400 చదరపు గజాల స్థలం

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణానికి సేకరించిన భూములు ప్రస్తుతం 31 రైతుల ఆధీనంలో ఉన్నాయి. ఆయా భూముల సేకరణలో భాగంగా ప్రత్యామ్నాయంగా భూములు కేటాయిస్తారా... నష్ట పరిహారం చెల్లిస్తారా అనే విషయాన్ని అధికారులు ఇంకా నిర్ణయించలేదు. ప్రస్తుతానికైతే ప్రభుత్వం అధికారికంగా సేకరించే భూములకు సంబంధిత రైతులకు 400 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఉన్నతాధికారులు ముందుకొచ్చారు. అయితే కొందరు రైతులు తాము కోల్పోయిన భూములకు ప్రత్యామ్నాయంగా వేరేచోట వ్యవసాయానికి అనువైన భూములనే చూపించాలని కోరుతున్నట్లు సమాచారం.

యువ వైద్యులు పరిశోధనలపై దృష్టి సారించాలి

☛ 'పబ్లిక్‌హెల్త్ ఫౌండేషన్' అధ్యక్షుడు డా.శ్రీనాథ్‌రెడ్డి

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితులు, అవసరాలు, వైద్యరంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా యువ వైద్యులు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించాలని పబ్లిక్‌హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డా.కె.శ్రీనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పరిశోధనల పట్ల యువ వైద్యుల్లో ఆసక్తిని పెంచడంతో పాటు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా కోఠిలోని ప్రతిష్ఠాత్మక ఉస్మానియా వైద్య కళాశాల(ఓఎంసీ) ఆధ్వర్యంలో 8వ 'ఓస్మోకాన్-2017' వైద్యశాస్త్ర వైజ్ఞానిక సదస్సు, ప్రదర్శనలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఓఎంసీ ప్రిన్సిపల్ ప్రోత్సాహంతో 2కే13 బ్యాచ్ ఆధ్వర్యంలో కళాశాల వేదికగా మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమానికి డా.కె.శ్రీనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యవిద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఓఎంసీ ప్రిన్సిపల్ డా.అరుణ రామయ్య మాట్లాడుతూ మూడు రోజుల ఈ కార్యక్రమంలో వైద్యవిద్య, సర్జరీలు, కీలకమైన ఫోరెన్సిక్ వైద్యం తదితర విషయాలపై నిష్ణాతులైన వైద్య నిపుణులతో సదస్సులు, ప్రదర్శనలు, చర్చావేదికలు ఉంటాయన్నారు. వైద్యులు చేసిన పరిశోధనలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఉంటుందని ఓస్మోకాన్ నిర్వాహక కమిటీ ప్రతినిధి, వైద్యవిద్యార్థి డా.రాహుల్ వివరించారు. ముగింపు వేడుకలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రాంతీయ సలహాదారులు డా.పతంజలి దేవ్‌నాయర్, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల ఫోరం ఛైర్మన్ డా.గోపాల్‌కిషన్, ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డా.సోమరాజ్, అస్ట్రేలియాకు చెందిన డా.ఎలిజిబెత్, ఓఎంసీ అనాటమీ విభాగం పూర్వ విభాగాధిపతి డా.పరిప్లవి, ఓఎంసీ వైస్‌ప్రిన్సిపాళ్లు డా.ఎజిల్, డా.వాణి, పెద్ద సంఖ్యలో వైద్యనిపుణులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఓస్మోకాన్-2017తో ఓఎంసీ క్యాంపస్ సందడిగా మారింది. ఆవరణలోని వివిధ విభాగాల్లో ఆయా అంశాలపై నిర్వహిస్తున్న సదస్సులు, ప్రదర్శనలపై వైద్య విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపుతున్నారు.

రచనల ముద్రణకు రూ.8.50లక్షల ఆర్థిక సహాయం

నారాయణగూడ: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన 78 మంది రచయితలకు గ్రంథముద్రణ ఆర్థికసహాయ పథకం కింద రూ.8.50లక్షలను ప్రకటించింది. ప్రేటా విశ్వవిద్యాలయం విస్తరణ సేవా విభాగంనుంచి రచయితలకు ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఈ ఏడాదికిగాను హైదరాబాద్ నుంచి 25మందికి, రంగారెడ్డిలో 7, మెదక్ 8, కరీంనగర్ 3, నిజామాబాద్ 3, ఆదిలాబాద్ 7, వరంగల్ 10, ఖమ్మం 3, నల్గొండ 6, మహబూబ్‌నగర్ నుంచి ఆరుగురికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వర్సిటీ ప్రకటించింది. పూర్తి వివరాలకు రచయితలు 040-23231003 ఫోన్ నెంబరులో సంప్రదించాలని రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి పేర్కొన్నారు.

గ్రేటర్ అధికారుల విచారణ

మాదాపూర్: ఆన్‌లైన్ సూపర్ మార్కెట్ బిగ్‌బాస్కెట్‌లో ఆర్డర్ చేసిన మినపప్పులో చచ్చిన ఎలుక వచ్చిన వ్యవహారంలో గ్రేటర్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ కేసును గురువారం మాదాపూర్ పోలీసులు జీహెచ్ఎంసీ అధికారులకు అప్పగించారు. చందానగర్ సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ రవికుమార్‌కు చచ్చిన ఎలుకతో కూడిన మినపప్పు ప్యాకెట్‌ను మాదాపూర్ ఎస్సై చంద్రశేఖర్ అందించారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు సదరు మినపప్పు శాంపిల్‌ను సేకరించి పరీక్షలకు పంపనున్నట్లు తెలిపారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	77–00	78–00
రిటైల్	91–00	93–00
డ్రెస్డ్	127–00	135–00
స్కిన్‌లెస్	150–00	158–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

ఉస్మానియాలో జూనియర్ వైద్యుల ఆందోళన

బేగంబజార్, న్యూస్‌టుడే: ఉస్మానియా ఆసుపత్రిలో జూనియర్ వైద్యులు వరుసగా రెండోరోజూ విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. గురువారం అత్యవసర వైద్యసేవలు మినహా సాధారణ వైద్యసేవలను బహిష్కరించారు. ఓపీ భవనంనుంచి ఊరేగింపుగా బయల్దేరిన జూనియర్ వైద్యులంతా కలిసి పాతభవనంలోని సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలోని డోమ్‌గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఉస్మానియా వైద్యాధికారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు వైద్యులు శ్రీనివాస్, దివ్య, అవినాష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు అవసరమైన మందులు, యాంటిబయాటిక్స్, పెయిన్‌కిల్లర్ మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసరమైన వైద్య పరికరాలను వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పరిపాలనా విభాగం అధికారుల నిర్లక్ష్యంతో వార్డుల్లో పేద రోగులకు చికిత్సలు చేసే జూనియర్ వైద్యులపై రోగుల బంధువులు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏడు కీలకమైన అత్యవసర చికిత్సా విభాగాల్లో ఎస్పీఎఫ్ పోలీసుల భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే ముమ్ముందు ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ :: వికారాబాద్ జిల్లా
E- ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

నెం: 31/A/2016 తేది: 10-08-2017

వికారాబాద్ జిల్లాలోని 5 ఐ సి డి యస్ ప్రాజెక్ట్‌లకు అవసరమైన ప్రీ స్కూల్ కిట్స్, మెడికల్ కిట్స్, MIS రిజిస్టర్లు మరియు వేఇంగ్ స్కేళ్ళు సరఫరా చేయుటకు ఆసక్తి గల ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖ నందు రిజిష్టర్డ్ అయిన వ్యాపారస్తుల నుండి టెండర్ కోరనైనది. ప్రీ స్కూల్, మెడికల్ కిట్స్, MIS రిజిస్టర్లు మరియు వేఇంగ్ స్కేళ్ళు సరఫరాదారి నేరుగా ఐసిడిఎస్ ప్రాజెక్టులకు సరఫరా చేయవలసి ఉంటుంది.

మిగతా వివరాలను https://tender.eprocurement.gov.in నందు పొందగలరు. టెండర్ ప్రాసెసింగ్ ఫీజును ఒక్కో షెడ్యూల్ (రూ. 5000/-) మరియు ఇ.ఎం.డి. (వివరాలకు టెండర్ షెడ్యూల్ నందు చూడగలరు) District Welfare Officer. WD&CW, వికారాబాద్ వారి పేరు మీద డి.డి ని అప్లోడ్ చేయవలెను. టెండర్ ను ఆన్‌లైన్లో https://tender.eprocurement.gov.in నందు మాత్రమే దాఖలు చేయవలెను. ఇ.ఎం.డి. మరియు ప్రాసెసింగ్ ఫీజును చెల్లించని టెండర్ దరఖాస్తును తిరస్కరించబడును. ఇ.ఎం.డి. విషయంలో ఎవరికి మినహాయింపు లేదు.


టెండర్ ప్రచురణ తేది	: 11/08/2017
ఆన్‌లైన్ నందు టెండర్ ప్రారంభపు తేది	: 11/08/2017 (ఉదయం 10.30 గం.లకు)
ఆన్‌లైన్ నందు షెడ్యూల్ అమ్మకం ముగింపు	: 26/08/2017 (మధ్యాహ్నం 3.00 గం.లకు)
ఆన్‌లైన్ నందు టెండర్ ముగింపు తేది	: 26/08/2017 (సాయంత్రం 5.00 గం.లకు)
టెక్నికల్ బిడ్ తెరిచే తేది	: 28/08/2017 (ఉదయం 10.30 గం.లకు)
ఫైనాన్షియల్ బిడ్ తెరిచే తేది	: 29/08/2017 (మధ్యాహ్నం 2.30 గం.లకు)

సం/-
ఛైర్మన్
జిల్లా కొనుగోలు కమిటి

పూర్వ ప్రాథమికం.. ప్రతిభకు కొలమానం..!



చిన్నారులకు బొమ్మలతో అవగాహన కల్పిస్తున్న కార్యకర్త



అంగన్‌వాడీల్లో చిన్నారుల సామర్థ్యాల అంచనా

చిన్న పరీక్షలు నిర్వహిస్తున్న కార్యకర్తలు

విద్యపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగిస్తున్న తీరు

● పరిగి నియోజకవర్గం పాలేపల్లికి చెందిన నాలుగేళ్ల ప్రణితని తల్లిదండ్రులు స్థానిక అంగన్‌వాడీకి క్రమంతప్పకుండా పంపిస్తారు. నిరుడు చిన్నారిని కూర్చోబెట్టి పౌష్టికాహారం ఇవ్వడం మినహా పాటలు, కథలు వంటివేమీ ఉండేవి కావు. తోటి చిన్నారులు ప్రైవేటు బడికి వెళ్లి ఏబీసీలు రాస్తున్నారని తల్లిదండ్రులు మదనపడేవారు. ఈ ఏడాది ప్రైవేటు బడికి పంపాలని నిర్ణయించుకున్నారు. అయితే వేసవి సెలవుల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభిస్తున్నట్లు కార్యకర్త తెలిపారు. దీంతో తమ నిర్ణయం మార్చుకుని అంగన్‌వాడీకే పంపించారు. ఇప్పుడు ప్రణీత పాటలు పాటడం, బొమ్మలు గుర్తించడం, అక్షరాలు వల్లె వస్తుండటంతో సంతోషిస్తున్నారు.

● కొడంగల్ నియోజకవర్గం హస్నాబాద్‌కు చెందిన అయిదేళ్ల అక్షిత అంగన్‌వాడీలో చదువుకుంటోంది. అక్కడ నేర్పిడచంతో ఇప్పుడు పాటలు చక్కగా పాడుతుంది. కథలు వల్లే వేసి అమ్మానాన్నలకు వినిపిస్తోంది. దీంతో ఇంట్లో వారంతా ఆశ్చర్యానికి లోనవుతున్నారు. - ఇలా వీరిద్దరే కాదు.. అంగన్‌వాడీలకు తమ పిల్లల్ని పంపిస్తున్న చాలా మంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. .

న్యూస్‌టుడే, దోమ:

ప్రాథమిక స్థాయిలో ప్రైవేటు బడులకు దీటుగా అంగన్‌వాడీలకు బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వ బడుల్లో పూర్వ శిశుతరగతికి వీలులేకపోవడంతో ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అయిదేళ్ల ఏళ్ల లోపు పిల్లల్ని చేరదీస్తున్నారు. ఆటపాటలతో బోధన అంటూ వేల రూపాయల రుసుంలు వసూలు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. చివరకు ప్రభుత్వ బడుల ఉనికే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీల్లో ఏమీ నేర్పంచరనే ప్రచారంతోనే ప్రైవేటు బడులు వెలుస్తున్నాయని పలువురు విద్యావంతులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోకి తీసుకువచ్చి నాణ్యమైన పూర్ణ ప్రాథమిక విజ్ఞానాన్ని అందించాలని నిర్దేశించింది. సంబంధించి ఐసీడీఎస్ విధానాల్లో మార్పు చేసింది. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆంగ్లం తప్పనిసరిగా నేర్పించాలనే షరతు విధించింది. ఈ మేరకు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. కేంద్రాల్లో శిశు తరగతి విద్యను నేర్చుకున్న విద్యార్థుల్ని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పిస్తే ప్రయోజనం ఉంటుందని భావించి క్షేత్రస్థాయిలో అమల్లోకి తెచ్చింది.



ఆంగ్ల అక్షర క్రమంలో విద్యార్థులు

బొమ్మల ద్వారా బోధన

జిల్లాలో 1111 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలు 19,225 మంది ఈ కేంద్రాలలో నమోదై ఉన్నారు. వీరందరికీ ఆటలు, పాటలు, బొమ్మల ద్వారా అక్షరాలు గుర్తించే సామర్థ్యాన్ని నేర్పిస్తున్నారు. అంకెలు, సంఖ్యలతో ఆడించి గణిత భావనలు తెలియచేస్తున్నారు. ఇలా చెప్పిన అంశాలు ఏ మేరకు గుర్తిస్తున్నారో పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. గుర్తించిన అంశాలకు మార్కులు (నక్షత్రం గుర్తుల)తో సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నారు. నెలకు రెండు పాటలు, కథలు, మంచి అలవాట్ల గురించి నేర్పిస్తున్నారు. ఆయా అంశాలు నేర్చుకోవడానికి చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు.

సామర్థ్యాలు ఇలా గుర్తిస్తారు

● జూన్ నుంచి సెప్టెంబరు, అక్టోబరు నుంచి జనవరి, ఫిబ్రవరి నుంచి మే వరకు ఏయే అంశాలు నేర్పించాలో ముందే ప్రణాళిక సిద్ధం చేశారు. ఆ ప్రకారం నేర్పించాక విద్యార్థులకు ప్రతి నెలా బొమ్మలు, పరిసరాలు, రంగులు, తదితర వాటిని విద్యార్థులే స్వయంగా గుర్తిస్తే నక్షత్రం గుర్తు చిన్నారి చేతిలో గీస్తారు. ఇలా అన్ని విషయాల్లో ప్రతిభ కనబరిచితే మూడు నక్షత్రం గుర్తులు ఇస్తారు. మంచి సామర్థ్యం ఉన్న విద్యార్థిగా పరిగణిలోకి తీసుకుంటారు.

● కార్యకర్తల సహాయంతో చేస్తే రెండు స్టార్‌లు ఇస్తారు. అంటే విద్యార్థి సామార్థ్యం మధ్యస్తంగా ఉందని గుర్తిస్తారు.

● ఏమీ గుర్తించని పిల్లాడికి ఒక నక్షత్రం ఇస్తారు. అంటే ఇలాంటి పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

నేర్పిస్తున్న అంశాలు ఇవే..

మాట, ఆట, పాట, కథ, సృజనాత్మకత, సంసిద్ధత అంశాలను చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధతో నేర్పిస్తున్నారు.

తెలుగు: 'అమ్మ మొదటి దైవం', 'ఆవుపాలు మధురం, పొద్దున మనం లేవాలి.. పళ్లను బాగా తోమాలి' అంటూ పాటలు పాడిస్తారు.

ఆంగ్లం: 'కమ్ లిటిల్ చిల్డ్రన్, కమ్ టు మీ అంటూ వల్లే వేయిస్తున్నారు. దీంతో చిన్నారుల్లో చురుకుదనం కలుగుతుంది.

మంచిఅలవాట్లు: నమస్కారం, పెద్దలను గౌరవించడం, తోటివారితో మర్యాదగా మెలగడం వంటివి నేర్పిస్తూ వారిని సంస్కారవంతులుగా తయారు చేస్తున్నారు.

క్రమశిక్షణ: చెప్పులు వరుసలో పెట్టడం, ఆటవస్తువులు క్రమపద్ధతిలో సర్దుకోవడం వంటి ప్రక్రియల ద్వారా క్రమశిక్షణ అలవాటు చేస్తున్నారు.

సంభాషణ అంశాలు: ఆటల్లో వివిధ సూచలను ఇచ్చేలా చూడటం, సాధ్యమైనని ఎక్కువ మాటలు మాట్లాడేలా చూడటం, బంతి, కోడిపిల్లల బోమ్మలు చూపించి కథ చెప్పంచడం ద్వారా సంభాషణ నేర్పిస్తున్నారు.

సృజనాత్మకత: చేతి వేళ్లతో రంగులు అద్దడం, ఆకారాల్లో ఆకులు, రాళ్లు, కాగితాలు, ఇసుక నింపడం వంటివి చేయించడం ద్వారా సృజనకు పదును పెడుతున్నారు. మూడేళ్లు పైబడిన పిల్లలకు తన పేరు చెప్పడం, నిత్యం స్నానం చేయడం, తల దువ్వుకోవడం, నాలుగేళ్లపైన పిల్లలకు కుటుంబ సభ్యుల పేర్లు, పండ్లు, ఆహార పదార్థాల పేర్లు చెప్పిండం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు.

గుర్తింపు: అక్షర పరిచయం, అకార పరిచయం, ప్రకృతిలోని పూలు ఎలా ఉన్నాయి. పరిసరాలలో రాళ్లు, రప్పలను చూపించడం, పరిచయం చేయడం, వాటి ద్వారా అక్షరాలు గుర్తింప చేయడం చేయడం ద్వారా ప్రకృతితో మమేకమై విద్య నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు.

చక్కగా కేంద్రానికి వస్తున్నారు..

– నిర్మల, కార్యకర్త, దోమ

ప్రభుత్వం ఈ ఏడాది ఆంగ్లం నేర్పించాలని నిర్దేశించింది. ఇచ్చిన ప్రణాళికను చక్కగా అమలు చేస్తున్నాం. పిల్లలు చురుగ్గా ఉంటున్నారు. ఆంగ్ల పదాల కార్డులు, ఇచ్చి అక్షరాలు పరిచయం చేస్తున్నాం. పాట, ఆట ద్వారా విద్య నేర్చుకుంటున్నారు. ముఖ్యంగా క్రమం తప్పకుండా విద్యార్థుల్ని కేంద్రాలకు పంపిస్తున్నారు.

ఆంగ్ల అక్షరాలు నేర్పించాలి

– చంద్రకళ, పర్యవేక్షకురాలు.



ప్రైవేటు బడుల పోటీ తట్టుకోవాంటే ఆంగ్ల అక్షరాలు తప్పక నేర్పించాలి. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంది. కేంద్రాలను ప్రభుత్వ ప్రాథమిక ఆవరణలోకి తీసుకొచ్చాం. అక్కడ పాఠశాల పిల్లల ప్రభావం చిన్నారులపై పడుతోంది. ప్రైవేటు బడుల్లో మాదిరిగా ఆంగ్ల పద్యాలు (రైమ్స్) నేర్పిస్తున్నాం. విభిన్న అంశాలలో విద్యార్థి సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం.

గిరిపుత్రులు.. ఆటల్లో మెరికలు..!



ఒకప్పుడు ఇంటికే పరిమితం

నేడు క్రీడల్లో రాణిస్తున్న తీరు

ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

క్రీడలు సాధన చేయడానికి కనీస సౌకర్యాలు ఉండవు. కనీసం ఓ వాలీబాల్, నెట్, ఖోఖో కోసం మైదానంలో పాతేందుకు రెండు స్తంభాలు లేవు. ఏటా పాఠశాలల ప్రారంభ సమయంలో క్రీడలకు ప్రాధాన్యం ఇస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతుంటారు. అందుకు సంబంధించిన ఎలాంటి నిధుల మంజూరు కావు. అయినా సరే.. మైదానం ఉంది చాలు అనుకుంటూ కొందరు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. సౌకర్యాలు లేకున్నా.. తమలోని ఆసక్తికి తగిన సూచనలు, సలహాలు అందుతుండటంతో వారు ఆటల్లో మెరుస్తున్నారు. ఒకప్పుడు తండా దాటి బయటకు రాని గిరిజన పిల్లలు నేడు క్రీడల్లో తాము ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తున్నారు. వారి కుటుంబాలు పేదరికంతో ఇబ్బంది పడుతున్నా ఆటల్లో ఆణిముత్యాలుగా అందరి ప్రశంశలు అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వారిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, కుల్కచర్ల

వికారాబాద్ జిల్లాలో గిరిజన తండాలు అధికంగా కుల్కచర్ల మండలంలోనే ఉన్నాయి. చిన్నచిన్న తండలు అన్నీ కలసి సుమారు 70 వరకు ఈ ప్రాంతాలు ఉంటాయి. ఈ కుటుంబాల్లోని వారు ఎక్కువగా వ్యవసాయం, కూలీ పనులు చేస్తుంటారు. స్థానికంగా పనులు లేకపోతే వలస వెళ్తుంటారు. గతంలో తమ పిల్లల్ని బడికి పంపకుండా తామెక్కడ ఉంటే అక్కడికి తీసుకువెళ్లేవారు. కొన్నేళ్లుగా విద్యాహక్కు చట్టం అమలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో తమ పిల్లలను చదివిస్తున్నారు. తల్లిదండ్రులు పుణె, ముంబయిలో ఉంటున్నా తమ పిల్లలను ఇళ్ల వద్ద, వసతిగృహాల్లో ఉంచి చదివిస్తున్నారు. తాము చదువుకోకున్నా తమ పిల్లలు ఉన్నతులు కావాలని ఆకాంక్ష బడికి పంపిస్తున్నారు. ఇలా బడికి వెళ్తున్న విద్యార్థులు ఆటల్లోనూ రాణిస్తున్నారు. అందివస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని అందరి మన్ననలు పొందుతున్నారు.

మిగిలిన వారిని చూసి..

ప్రతి రోజు పాఠశాలలకు వచ్చే విద్యార్థులు సాధారణంగా తీరక వేళలు, సాయంత్రం వేళల్లో పాఠశాల మైదానాల్లో తమకు నచ్చిన ఆటలను ఆడుతుంటారు. ఇలా ఆడేవారిని పరిశీలించిన సందర్భాల్లో ఏ ఆటలో ఏ విద్యార్థి ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నాడు. ఆ ఆటలోనే దేనికి ప్రాధాన్యత ఇస్తున్నాడు? అనేవి వ్యాయామ ఉపాధ్యాయులు గుర్తిస్తున్నారు. ఉదాహరణకు వాలీబాల్‌ను తీసుకుంటే సర్వీస్ చేయడానికా? లిఫ్ట్ ఇవ్వడానికా? షాట్ కొట్టడానికా.. ఇలాంటివి గమనించి విద్యార్థులను ప్రోత్సహిస్తుండటతో పలు పాఠశాల్లోని గిరిజన విద్యార్థులు ప్రతిభను చూపుతున్నారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డి, అథ్లెటిక్స్, క్రికెట్ వంటి వాటిని ఆడేందుకు పిల్లలు అధిక ప్రాధాన్యతను ఇస్తుండటంతో ఆయా ఆటల్లో వారిని తీర్చిదిద్దుతున్నారు.



ఇటీవల పరిగిలో క్రికెట్ ఎంపికలకు హాజరైన విద్యార్థులు

సోను.. ఆల్‌రౌండర్..!



కుల్కచర్ల మండలం చౌడాపూర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న పాచావ్‌కుంట తండాకు చెందిన సోనును.. వరుసకు సోదరుడయ్యే వ్యక్తి చిన్నప్పుడు క్రికెట్ ఆడేందుకు తన వెంట తీసుకువెళ్లేవారు. దీంతో తనకు బాగా ఆడాలన్న కాంక్ష పెరిగింది. తండాలోనే తరచూ పిల్లలో కలసి ఆడటం ప్రారంభించాడు. పాఠశాలలో సోను ఆసక్తిని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్ క్రికెట్‌లో మరిన్ని మెలకువలు నేర్పించారు. ఆసక్తి తోడు ప్రోత్సాహం తోడవడంతో ఇప్పుడు మంచి ప్రతిభ చూపుతున్నాడు. ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీల్లో జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యాడు. ఆల్‌రౌండర్‌గా సత్తా చాటుతున్నారు. తన ఆటకు మరింత మెరుగులు దిద్దుకొని క్రికెట్‌లో రాణిస్తానని సోను పేర్కొంటున్నాడు. తన తండ్రిని క్రికెట్ కిట్టు కొనివ్వాలని కోరానని ఇప్పించేందుకు ఒప్పుకున్నారని పేర్కొన్నాడు.

అనిల్.. బూస్టర్..!



గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో ఎక్కువగా వాలీబాల్ ఆడుతారు. ఏ ఉన్నత పాఠశాలను పరిశీలించినా మైదానంలో వాలీబాల్ నెట్ కనిపిస్తుంది. ఇందులోను గిరిజన విద్యార్థులు ఆశించిన స్థాయిలో రాణిస్తున్నారు. కుల్కచర్ల మండలం ఘణాపూర్ తండాకు చెందిన అనిల్ కుల్కచర్ల ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. మైదానంలో అనిల్ ఆటతీరు ఆకట్టుకుంటుంది. బూస్టర్‌గా రాణిస్తున్నాడు. ఆటలో షాట్‌కొట్టే వ్యక్తికి సరైన రీతిలో బాల్‌ను పైకి లేపి ఇవ్వడం. ఇలా ఇవ్వడం ద్వారానే ప్రత్యర్థి వారి వైపు ఆటగాడు షాట్‌కొట్టడం సులువు అవుతుంది. వ్యాయామ ఉపాధ్యాయుడు మరిన్ని మెలకులు ఎప్పటికప్పుడు సూచిస్తూ అనిల్‌ను మరింత ప్రోత్సహించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున రు నెలల క్రితం నిర్వహించిన ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొని జట్టుని తృతీయ స్థానంలో నిలిపారు. మరిన్ని పోటీల్లో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నది తన లక్ష్యమని పేర్కొంటున్నారు.

గణేష్.. 'ఖోఖో' దూకుడు..!



కుల్కచర్ల మండలం లింగంపల్లికి చెందిన గణేష్ కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. ఖోఖోలో మంచి ప్రతిభను చూపుతున్నాడు. మైదానంలో దిగితే. . పరుగెత్తడంలో చురుకుగా ఉంటాడు. గత ఏడాది డిసెంబర్‌లో పెద్దపల్లి జిల్లాలో జరిగిన స్కూల్‌గేమ్స్‌లో రాష్ట్ర స్థాయిలో పోటీ పడి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఖోఖో అంటే చాలా ఇష్టమని చెప్పే గణేష్. రాష్ట్ర స్థాయి క్రీడాకారుడా గుర్తింపు తెచ్చుకుని, జాతీయ స్థాయిలో పోటీపడాలిన తన లక్ష్యమని చెబుతున్నారు. గణేష్ ఆసక్తిని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఖాజా మెలకువలు నేర్పడంతో లక్ష్యం దిశగా సాధన చేస్తున్నారు.

సుబ్రహ్మణ్యం.. కూత ఆగదు..!



చౌడాపూర్ పాఠశాలలోనే చదువుతున్న సుబ్రమణ్యం లోక్యానాయక్‌తండకు చెందిన కిషన్ కుమారుడు. కిషన్ జీవనోపాధి కోసం కొంత కాలంగా దుబాయ్‌లో ఉంటున్నారు. కుటుంబీకులు కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్నారు. పాఠశాలలో చదువుకుంటున్న సుబ్రమణ్యం క్రీడలపై మక్కువ చూపుతుండటాన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు గమనించారు. ఇష్టమైన కబడ్డిలో తగిన మెళుకువలను నేర్పించడంతో కిషన్ బాగా రాణిస్తున్నాడు. ఇటీవల పాఠశాల క్రీడల్లో (స్కూల్‌గేమ్స్) ఉమ్మడి జిల్లా జట్టు తపున వరంగల్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతభను చూపారు. కూత అందుకుని.. బరిలో దిగితే అటువైపు వారు ఓడిపోవడం ఖాయం.

క్రీడల్లో తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

– ప్రవీణ్, పీడీ, చౌడాపూర్



పాఠశాలల్లో క్రీడల నిర్వహణకు ఏమాత్రం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. కనీసం వాలీబాల్ కొనాలన్నా డబ్బులు ఉండటం లేదు. పాఠశాలలో మాత్రం విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపుతున్నారు. దీంతో తరచూ దాతలను ఆశ్రయించాల్సి వస్తోంది. వారి ఇస్తేనే క్రీడలు ఆడించాల్సి వస్తోంది. అయినా ఏదోలాగా ముందుకు నడిపిస్తున్నాం. దీంతో విద్యార్థులు ఆయా క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. ప్రభుత్వం తగినన్ని నిధులు ఇస్తే పాఠశాలల నుంచి మంచి క్రీడాకారులు తయారవుతారు.

సొంతగా ఖర్చు పెడుతున్నాం

ఖాజా, పీడీ, కుల్కచర్ల ఉన్నత పాఠశాల



ఎప్పుడు క్రీడ పోటీలు నిర్వహించిన సొంతంగా డబ్బులు భరించాల్సి వస్తోంది. లేదా దాతలను ఆశ్రయించాలి. ఇలా ఎన్నాళ్లని భరించగలం? గ్రామీణ ప్రాంతం విద్యార్థుల్లో మంచి ప్రతిభ దాగి ఉంది. వారిలోని ఆసక్తికి పదును పెట్టాల్సిన అవసరం ఉంది. మా ప్రయత్నానికి సర్కారు ఏమాత్రం చేయూత ఇవ్వడం లేదు. స్థానికుల సహకారంతో నెట్టుకొస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాల క్రీడలకు పెద్దపీట వేయాలి.



నాటిన మొక్కల పాదుల్లో నిలిచిన వర్షపు నీరు

వర్షం.. హర్షం..!


జిల్లాలో కొన్నాళ్లుగా ముఖం చాటేసిన వరుణుడు రెండు రోజులుగా వర్షిస్తున్నాడు. దీంతో ఎండు ముఖం పట్టిన పంటలు కళకళలాడుతూ పచ్చదనంతో కనువిందు చేస్తున్నాయి. మరోవైపు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల పాదుల్లోనూ నీరు చేరింది. దీంతో మొక్కలు ఏపుగా ఎదిగే అవకాశం ఉంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, బషీరాబాద్




కళకళలాడుతున్న కంది, మినుము పంట

ధరఖాస్తు.. భారం మస్తు!



ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి.. ఆపై చదువులకు దరఖాస్తు చేసుకోవడం నుంచి కళాశాలలో చేరడం వరకు ఆర్థికంగా చాలా భారం మోయాల్సి వస్తోంది. కోర్సు ఫీజుల కంటే అభ్యర్థులకు ఈ ఖర్చులే భారీగా ఉంటున్నాయి. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఏకరూప ప్రవేశ పరీక్ష వంటిది నిర్వహించి అందులో ర్యాంకు ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలనే ప్రతిపాదన ఉన్నా.. అది అమలుకు నోచుకోవట్లేదు. దీంతో ఆయా వర్సిటీలు నిర్వహించే పరీక్షలకు అభ్యర్థులు చదవడం, రాయడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దీనికి తోడు ఆర్థికంగా చాలా వ్యయప్రయాసలకు లోనవుతున్నారు.

- రిజిస్ట్రేషన్ పేరుతో రూ.వెయ్యి వసూలు
- సీటు రాకున్నా ఆవేవీ వెనక్కిరావు
- వసూళ్లపైనే వర్సిటీల దృష్టి
- కోర్సు ఫీజుకంటే ఈ ఖర్చులే ఎక్కువ
- ఆవేదన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు



ఈనాడు, హైదరాబాద్

ఉన్నత విద్యను అందించే ప్రభుత్వ వర్సిటీలు పలు దశల్లో విద్యార్థుల నుంచి నగదు వసూళ్లే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయనే విమర్శ గుప్పుమంటోంది. చాలామంది విద్యార్థులు ఏ విశ్వవిద్యాలయంలో సీటు వస్తుందో తెలియక అన్ని ప్రవేశ పరీక్షలు రాస్తున్నారు. ఒకొక్క ప్రవేశ పరీక్షకు రూ.800 - రూ.1000 వరకు దరఖాస్తు ఫీజు ఉంటోంది. ఆన్‌లైన్‌లోనే ఈ మొత్తాన్ని విద్యార్థులు చెల్లిస్తున్నారు. ఈ దరఖాస్తుతోపాటు అభ్యర్థులు ఆయా ధ్రువపత్రాలు, అభ్యర్థుల చిత్రాలు అప్‌లోడ్ చేయడానికి రూ. 200 నుంచి రూ.300 వరకు ఖర్చు అవుతోంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు.. రిజిస్ట్రేషన్ పేరుతో మళ్లీ రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటోంది. వెనకబడిన వర్గాల వారికి రూ.500 వరకు ఉంటోంది. ఎవరినీ వదలకుండా ప్రతి అభ్యర్థి నుంచి రిజిస్ట్రేషన్ పేరుతో నగదు వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన మొత్తం ఏదీ అభ్యర్థులకు వెనక్కి ఇవ్వట్లేదు. అభ్యర్థులు ఒకే వర్సిటీలో పలు కోర్సులకు సంబంధించి ప్రవేశ పరీక్ష రాస్తే అన్ని దరఖాస్తులకు ఫీజు వేర్వేరుగా కట్టాల్సిందే. అదేతీరులో కౌన్సెలింగ్ సమయంలోను అన్ని విభాగాలకు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాల్సిందే. ఇలా విశ్వవిద్యాలయాలు నిలువుదోపిడీకి పాల్పడుతున్నాయని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీట్ల సంఖ్యతో పొంతన లేకుండా ఆహ్వానం..

వర్సిటీలో ఒకొక్క విభాగానికి 20 సీట్లు ఉన్నాయనుకుంటూ వాటికి పోటీపడుతూ 500 మంది వరకు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఉత్తీర్ణత మార్కులు దాదాపు 80శాతం మంది సాధిస్తున్నారు. వీరందరికీ ఆయా వర్సిటీలు కౌన్సెలింగ్‌కు పిలుస్తున్నాయి. వచ్చిన వెంటనే మొదటే అభ్యర్థులు రూ.వెయ్యి కట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిబంధన పెడుతున్నాయి. సీటు వస్తుందన్న భరోసా లేకుండానే ఈ నగదు వసూలు చేస్తున్నాయి. ఉన్న 20 సీట్లకు సుమారు 400 మందికి ఆహ్వానాలు పంపించి వర్సిటీలు సొమ్ముచేసుకుంటున్నాయి. సీటు రాదని తెలినా అందరినీ ఆహ్వానించడంపై అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీటు దక్కిన తర్వాత ధ్రువపత్రాలు పరిశీలించి రిజిస్ట్రేషన్ తదితర ఖర్చులు తీసుకుంటే బాగుంటుందని వారు సూచిస్తున్నారు. ఈ ఖర్చులేవీ వెనక్కి ఇవ్వకుండా వర్సిటీలు అభ్యర్థుల నుంచి దోపిడీకి పాల్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖర్చుతో సంబంధం లేకుండా వసూళ్లు..

ప్రవేశ పరీక్ష నిర్వహణకు, ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ తదితర ప్రక్రియలకు వర్సిటీలకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కతేల్చడం లేదు. వీటి ఖర్చులు పేరుతో భారీగా అభ్యర్థుల నుంచి వసూళ్లకు పలు వర్సిటీలు పాల్పడుతున్నాయి. పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహణలకు ఎంత ఖర్చు అవుతుందో దానికి కాస్త అటూఇటూ నగదు వసూలు చేయకుండా పదిరెట్లు వరకు తీసుకుంటున్నాయని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు జేఎన్‌ఏఎఫ్‌ఏయూ ఆగస్టు 8 నుంచి 11 వరకు కౌన్సెలింగ్‌లను నిర్వహిస్తోంది. కొన్ని విభాగాల్లో చాలా తక్కువ సీట్లు మాత్రమే ఉన్నాయి. అయినా 300కు పైగా అభ్యర్థులను కౌన్సెలింగ్‌కు పిలిచారు. వారి నుంచి ఆదిలోనే రూ.వెయ్యి చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తున్నారు. సీటు రాకపోయినా ఈ నగదు వెనక్కిరాదంటూ అధికారులు చెప్పడంతో పలువురు ఆభ్యర్థులు వర్సిటీ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేతీరులో నగరంలోని పలు ప్రభుత్వ వర్సిటీలు వసూళ్లకు పాల్పడుతున్నాయని విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశ పరీక్షలకే ఎక్కువ ఖర్చుపెట్టాల్సి వస్తోందని, దీనిపై ప్రభుత్వం స్పందించి వర్సిటీలు ఈ తరహా వసూళ్లకు పాల్పడకుండా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

- *ఒకొక్క వర్సిటీకి సగటున 2వేల దరఖాస్తులు వచ్చాయనుకుంటే ఒకొక్క అభ్యర్థి నుంచి రూ. 1000 చొప్పున మొత్తం రూ. 20 లక్షలు ఆదాయం సమకూరుతోంది. కౌన్సెలింగ్ పేరుతో అభ్యర్థుల నుంచి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ. వెయ్యి వసూలు చేస్తున్నాయి. ఇలా ఒకొక్క వర్సిటీకి దాదాపు రూ. 15లక్షల పైచిలుకు ఆదాయం లభిస్తోంది.*
- *ఇంటర్ పూర్తి చేసిన ప్రతి అభ్యర్థి దాదాపు అయిదు నుంచి పది ప్రవేశ పరీక్షలు రాస్తున్నాడు. దరఖాస్తు, కౌన్సెలింగ్ తదితరాలన్నింటికీ ఒకొక్క పరీక్షకు రూ. 3వేలు వరకు ఖర్చు చేస్తున్నాడు. అంటే పది పరీక్షలు రాసాడనుకుంటే అభ్యర్థికి కేవలం ప్రవేశ పరీక్షల ఖర్చు రూ. 30వేలు అవుతోంది. ఇవేవీ వెనక్కిరావు. సీటు వచ్చిన తర్వాత ఆ కోర్సు ఫీజు అదనం.*
- *అన్ని ప్రభుత్వ వర్సిటీలు యూజీ కోర్సులన్నింటికీ ఒకే పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. అది అమలుకు నోచుకోవట్లేదు. దీంతో విద్యార్థులు ఆయా పరీక్షలకు సన్నద్ధమవుతూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దూరప్రాంతాల్లో ఉండేవారు వ్యయప్రయాసలకు గురై పరీక్షలకు హాజరుకావాల్సి వస్తోంది.*

ఉదాహరణకు జేఎన్‌ఏఎఫ్‌ఏయూలో సీట్లు, అభ్యర్థులకు ఆహ్వానాలు పంపిన సమాచారం ఇలా..

కోర్సు	రెగ్యులర్ సీట్లు	ఎస్ఎస్ఎస్ సీట్లు	అభ్యర్థులకు ఆహ్వానం
బీఎఫ్ఏ(అప్లైడ్ ఆర్ట్, పెయింటింగ్, స్ల్కప్చర్, యానిమేషన్)	65	100	516
బీఎఫ్ఏ(ఫొటోగ్రఫీ)	30	15	303
బి.డిజైన్(ఇంటీరియర్ డిసైన్)	-	60	185

దరఖాస్తుల తోనే భారీ ఆదాయం..

హైదరాబాద్‌లో జేఎన్ఏఎఫ్ఏయూ, జేఎన్‌టీయూ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఉస్మానియా తదితర ప్రభుత్వ వర్సిటీలున్నాయి. ఇవన్నీ యూజీ, పీజీ కోర్సుల భర్తీలకు ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నాయి. అభ్యర్థుల నుంచి దరఖాస్తు రూపంలో ఫీజు వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులు ఆయా వర్సిటీలు ఒక్కొక్క విధంగా వసూలు చేస్తున్నాయి. అలాగే కొన్ని వర్సిటీలు కౌన్సెలింగ్‌లకు రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయట్లేదు. కొన్ని మాత్రం భారీగా వసూలు చేస్తున్నాయి. చాలామంది అభ్యర్థులు ఎక్కడ సీటు వస్తుందో స్పష్టతలేకపోవడంతో పలు పరీక్షలు రాస్తున్నారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ పేరుతో రిజిస్ట్రేషన్ అంటూ మళ్లీ కొన్ని వర్సిటీలు రుసుము వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులేవీ అభ్యర్థులకు వెనక్కి ఇవ్వట్లేదు. సీటు రాకపోయినా ఈ మొత్తం ఎందుకు వెనక్కి ఇవ్వరని పలువురు అభ్యర్థులు వర్సిటీల అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. అయినా, వీరి ఆవేదన వర్సిటీలు పట్టించుకోవట్లేదు.

మాదక ద్రవ్యాలపై..
రైల్వే పోలీసుల నిఘా

- గుట్టుచప్పుడు కాకుండా రైళ్లలో తరలుతున్న వైనం
- స్పెషల్ డ్రైవ్‌లో 783 కిలోల గంజాయి పట్టివేత

న్యూస్‌టుడే, కాచిగూడ



జాగిలంతో తనిఖీ చేస్తున్న పోలీసులు

మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై రైల్వే పోలీసులు దృష్టి సారించారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఎంపిక చేసుకున్న కొన్ని ప్యాసింజర్ రైళ్ల ద్వారా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను కొందరు గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న వైనం వారి దృష్టికి వచ్చింది. రోడ్డు మార్గంలో చెక్‌పోస్టులతోపాటు పోలీసుల తనిఖీలు, నిఘా అధికంగా ఉండటం వల్ల అక్రమార్కులు గంజాయి తరలింపునకు రైలు మార్గాన్ని ఎంచుకున్నారు. బ్యాగులలో గంజాయి పెట్టుకుని సామాన్య ప్రయాణికుల తరహాలో తరలిస్తున్నారు. వ్యాపారులు అక్రమ రవాణాకు అమాయకులను వినియోగించుకుంటున్నారు. వారికి డబ్బు ఆశ చూపి ఫలానా చోట అందజేయాలని పంపిస్తున్నారు. రైల్వే పోలీసులకు పట్టుబడుతున్న వారిలో ఇలాంటి వారే అధికంగా ఉంటున్నారు. తెలంగాణలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సినీ రంగ ప్రముఖుల వినియోగం నేపథ్యంలో రైల్వే పోలీసులు వాటికి అడ్డుకట్ట వేయడానికి జులై 17న స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇది సత్ఫలితాన్ని ఇచ్చింది.

ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో

ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో గంజాయిని సాగు చేస్తున్నారు. అక్రమార్కులు అక్కడ కిలో గంజాయిని రూ. 1000 నుంచి రూ. 2000 వరకు కొనుగోలు చేస్తున్నారు. అక్కడి నుంచి గంజాయిని రైళ్ల ద్వారా నగరం మీదుగా ముంబయి, పుణె, దిల్లీకి తరలిస్తున్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. అక్కడ గంజాయికి ఉన్న డిమాండ్‌ను బట్టి కిలో రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు విక్రయిస్తున్నారు. గంజాయి రవాణాకు అమాయకులకు డబ్బును ఎరగా వేస్తున్నారు. గంజాయి బ్యాగులను తీసుకెళ్లి తాము చెప్పిన చోట ఇచ్చి వచ్చినందుకు ఒక్కొక్కరికి రూ. 2 వేల వరకు ఇస్తున్నట్లు కాచిగూడలోని రైల్వే హైదరాబాద్ లైన్ పోలీసులకు వికారాబాద్ వద్ద గత నెల 20న పట్టుబడ్డ ఒడిశాలోని బరంపురానికి చెందిన దంపతులు బంకుల్ బెహరా(40)-సౌజని(30) విచారణలో వెల్లడించారు. వారి నుంచి 32 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఒడిశాలోని బరంపురం నుంచి పుణెకు వీరు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు.

మూడేళ్లలో 2,528 కిలోలు స్వాధీనం: రైల్వే పోలీసులు 2015 నుంచి 2017 వరకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న 94 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై 62 కేసులు నమోదు చేశారు. వారి నుంచి 2,528.63 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ. 2.52 కోట్లు ఉంటుందని రైల్వే పోలీసుల అంచనా.

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల ద్వారా

రైళ్లలో తీసుకెళితే ఎవరూ గుర్తించరనే దీమాతో గంజాయిని లగేజీ బ్యాగులలో పెట్టి రవాణా చేస్తున్నారు. దీంతో రైల్వే పోలీసులు కోణార్క్, లోకమాన్య తిలక్, గోదావరి, గౌతమి, దేవగిరి, నవజీవన్, విశాఖ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు నాందేడ్ తదితర ప్యాసింజర్ రైళ్లపై దృష్టి కేంద్రీకరించారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ పరిధిలో 12 ప్రత్యేక రైల్వే పోలీస్ తనిఖీ, నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లో రెండు, కాచిగూడలో ఒకటి, నాంపల్లిలో ఒకటి మొత్తం నాలుగు బృందాలు పనిచేస్తున్నాయి. వికారాబాద్, వరంగల్, కాజీపేట, నిజామాబాద్, బాసర, ఖమ్మం, మంచిర్యాల తదితర ప్రాంతాల్లో కూడా రైల్వే పోలీస్ బృందాలు రైళ్లలో సోదాలు చేస్తున్నాయి. జులై 17 నుంచి ఆగస్టు 8 వరకు 15 కేసుల్లో 783 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 28 మందిని అదుపులోకి తీసుకున్నారు.

చాలా వరకు అరికట్టాం : ఎస్.రాజేంద్రప్రసాద్, ఇంఛార్జి రైల్వే ఎస్పీ, సికింద్రాబాద్

గతంతో పోల్చుకుంటే గంజాయి అక్రమ రవాణాను చాలా వరకు అరికట్టాం. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి సాగుచేసి అక్కడి నుంచి నగరం మీదుగా రైళ్లలో తరలిస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రైళ్లలో నిఘా తీవ్రతరం చేశాం. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నాం. గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడానికి కృషి చేస్తున్నాం.

సంవత్సరం	కేసులు	పట్టుబడ్డ నిందితులు	స్వాధీనం చేసుకున్న గంజాయి
2015	16	22 మంది	719 కిలోలు
2016	20	34 మంది	731.63 కిలోలు
2017 (జులై 31 వరకు..)	26	38 మంది	1,078 కిలోలు





శ్రీరామజనసాగరం





జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు.

– ఈనాడు, నిజామాబాద్












సభా ప్రాంగణంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, నాయిని నరసింహారెడ్డి, ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ వినోద్



వరద కాలువ వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్, మంత్రి కడియం శ్రీహరి తదితరులు



పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే



వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్



కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణ్‌రావు




వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ



అభివాదం చేస్తున్న కార్యకర్తలు

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.
★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో భిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదార్‌నాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీక్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుతాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతిశూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus



8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?
a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million



13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the upcoming JK Tyre-FMSCI National racing championship?
a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India



16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:
a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

For Bank exams Study materials,
Online tests please visit...
www.eenadupratibha.net

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** *విశాఖపట్నం*




తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపెల్లి కొమురయ్య,** *తొర్రూరు*

చిలిపి ప్రశ్న



పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** *మహబూబ్‌నగర్*

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండీ!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

> నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
>
> - అబ్దుల్ కలాం

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.

ఈతకెళ్తున్నారా.. అయితే ఒక్కమాట!

ఈతకు వెళ్లేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. లేకపోతే ప్రమాదాలు జరగొచ్చు. అందుకే ఈత సమయంలో ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వివరంగా చదవండి...



బాలభారతం

ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org

Cell: 80085 51844

ఐదు తేడాలు కనుక్కోండి



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** *విజయనగరం*

మంచు గడ్డలు మునగవెందుకు?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** *పొన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఎందుకు? ఏమిటి? ఎలా?

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

కొడంగల్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు మాజీ రాష్ట్రపతి దివంగత డా. అబ్దుల్ కలాం, స్వామి వివేకానందుని జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయిలో స్థిరపడాలని శ్రీరాంరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీరాంరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులైన శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువకుల చేతుల్లోనే ఉందని అందుకోసం విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. దేశ భవిష్యత్తును మార్చగలిగే సత్తా యువత విద్యార్థుల చేతిలోనే ఉందని అందుకోసం వారికి తనవంతుగా ట్రస్టును ఏర్పాటు చేసి 11 సంవత్సరాలుగా విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేస్తున్నామన్నారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి వారు కలలుగన్న స్థాయిలో నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందెం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వాముకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహాంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — **ఉదయం:** 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టిల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. పత్తిలో రసంపీల్చు పురుగులు - సమగ్ర నివారణ
2. పాలకూర సాగులో మెలకువలు
3. చెరకును ఆశించే తెగుళ్లు - యాజమాన్య పద్ధతులు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.
రైతేరాజు
ఈటీవీ తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. నామమాత్రంగా పశువైద్య సేవలు ఇబ్బందుల్లో భూపాలపల్లి గొర్రెల కాపరులు
2. మక్తల్‌లో మల్బరీ సాగు విస్తరణ రాయితీలతో ఉద్యానశాఖ ప్రోత్సాహం
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోఫ్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం



చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల అడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)